# వై.సి.పి. బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్



**మార్కాపురం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** వైసిపి పార్టీ బిసి సెల్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గా ఎన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ నియమితులైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ గా నియమితులైన పి ఎల్ పి యాదవ్ వైసిపి స్టేట్ సెక్రెటరీ డాక్టర్ మీర్జా షశీషేర్ ఆలీబెగ్ తో కలిసి నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు పదవి రావడానికి కృషి చేసిన అన్నా రాంబాబు కు పి ఎల్ పి యాదవ్ పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నా రాంబాబు పి ఎల్ పి యాదవ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆడిటర్ తోట సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోలమారు శ్రీనివాస రెడ్డి, పార్టీ పట్టణ ఇంచార్జి బట్టగిరి తిరుపతి రెడ్డి, నియోజక వర్గ బిసి సంఘం అధ్యక్షుడు ఇ.రంగస్వామి గౌడ్, ప్రముఖ సామాజిక ఉద్యమ కారులు ఎస్ కె. నజీర్ అహమ్మద్, యాదవ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి కి అభినందన వెల్లువ



**మార్కాపురం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** వైఎస్సార్సీపీ బి.సి. సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియామకం అయిన పి ఎల్ పి యాదవ్ ను నాయకులు, అభిమానులు ఘనంగా సత్కరించారు. వారిలో మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మన్ బొగ్గరపు శేషయ్య, టౌన్ పార్టీ కార్యదర్శి షేక్ చాంద్ భాయ్,పార్టీ క్రిస్టియన్, మైనారిటీ వింగ్ జిల్లా నాయకులు ఉత్తం కుమార్,ఎస్ సి విభాగం అధ్యక్షుడు బుదాల సతీష్ కుమార్ మాదిగ,పార్టీ సీనియర్ వైశ్య నాయకులు సురేష్,వాలంటీర్ విభాగం నాయకులు రమణ, రఫీ ,యూత్ విభాగం నాయకులు కలిసి అభినందనలు తెలిపారు

# రిజర్వాయర్ నిర్మాణ అనుబంధ పనులు ప్రారంభం



**పెడన,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** పెడన పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) వద్ద 500 కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన ఈఎల్ఎస్ఆర్ (ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్) నిర్మాణానికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఈఎల్ఎస్ఆర్ నిర్మాణ ప్రాంతంలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, పొదలను తొలగించే జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టారు. పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# మెగా డీఎస్సీ పై వైసీపీ ఆరోపణలు నిరాధారం - వీరంకి వీరాస్వామి



**నందిగామ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** నందిగామ మండల పరిధిలోని అడవిరావులపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మెగా డీఎస్సీతో 16 వేల కుటుంబాలు వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం పై వైసీపీ నిరాదార ఆరోపణలు చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు వీరంకి వీరాస్వామి మండిపడ్డారు. మెగా డీఎస్సీని నీఅడ్డుకునేందుకు కోర్టులో కేసు వేసి విఫలమైన వైసీపీ ఇప్పుడు ఉద్యోగాలు పొందిన యువత ఆనందాన్ని కూడా ఓరవలేక నిరాహార దీక్షల పేరుతో రాజకీయ డ్రామాలు చేస్తుందని వీరాస్వామి విమర్శించారు.డీఎస్సీ ద్వారా 16,000 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు పంపించామని సంతోషంగా ప్రభుత్వ పాఠశాలలో నిధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.డీఎస్సీ ప్రక్రియను అడ్డుకోవడానికి వైసిపి నేతలు కోర్టులో కేసులు వేసిన ఎదురు దెబ్బ తగిలిందని గుర్తు చేశారు.ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని గౌరవవిద్యాశాఖ మంత్రిశ్రీ నారా లోకేష్ గారు రాజకీయంగా ఎదుగుదలను చూసి ఓర్వలేక పోతున్నారని వీరాస్వామి ఘాటుగా విమర్శించారు.ప్రజల సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్షం రాజకీయ లబ్ధి కోసం నిరాధార ఆరోపణలు తో నిరాహార దీక్షలు చేస్తున్నారని ఇలాంటి దిగజారుడు రాజకీయాలను ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారని వీరాస్వామి స్పష్టం చేశారు.

# పైడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ ఎమ్మెల్యే



**పెడన,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ లు శనివారం నాడు పైడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి వచ్చిన వీరు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి వీరికి ఘన స్వాగతం పలికారు. అలాగే ప్రజాప్రతినిధులను ఆలయం నిర్వహణ అధికారులు ఘనంగా సత్కరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ప్రజల వద్దకే పాలన బి ప్రజా దర్బార్‌లో సమస్యలు తెలుసుకుని అధికారులకు సత్వర పరిష్కార ఆదేశాలు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు.శనివారం స్థానిక కాకాని నగర్‌లోని తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన తంగిరాల సౌమ్య ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా విని, సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి సమస్యలకు పరిష్కారం లభించేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై.. సమస్యలను తెలుసుకుని.. పరిష్కారం చూపించే విధంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఆమె పేర్కొన్నారు. గతంలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే పాలనకు పెద్దపీట వేస్తోందన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధితో పాటు ప్రతి కుటుంబ సమస్యకు అండగా నిలిచేలా పనిచేస్తోందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భరోసా ఇచ్చారు.

# మూడేళ్లకే ఛిద్రమైన సీసీ రోడ్డు!

- కాంట్రాక్టర్‌తో పాటు ఏఈ, డీఈఈల పాత్రపైనా విచారణ జరపాలిప్రజాధనం వృథా చేశారంటూ ఆగ్రహం
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**తిరువూరు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఎంఆర్ఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్, కోర్టు తదితర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయి మూడు సంవత్సరాలు కూడా గడవకముందే పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిధులతో నిర్మించిన రోడ్డు ఇంత తక్కువ కాలంలోనే దెబ్బతినడంపై నిర్మాణ నాణ్యతపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోడ్డు పనులను పర్యవేక్షించిన ఏఈ, డీఈఈ అధికారులు నాణ్యతను ఏ మేరకు పరిశీలించారు? పనులు నిబంధనల ప్రకారం జరిగాయా? నాణ్యతా పరీక్షలు నిర్వహించారా? అనే ప్రశ్నలను ప్రజలు లేవనెత్తుతున్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఉంటే సంబంధిత కాంట్రాక్టర్‌తో పాటు పనులను పర్యవేక్షించిన అధికారులు



కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రజలు అంటున్నారు. అందువల్ల కాంట్రాక్టర్‌తో పాటు అప్పటి ఏఈ, డీఈఈ అధికారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

**ప్రజాధనం వృథా అయితే బాధ్యులెవరు?..**

ప్రజల పన్నుల రూపంలో వచ్చిన నిధులతో నిర్మించిన రోడ్డు మూడేళ్లకే పనికిరాకుండా పోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నాసిరకం పనులు జరిగి ఉంటే కాంట్రాక్టర్‌పై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన అధికారులు ఎవరైనా ఉంటే వారిపైనా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అంచనా, టెక్నికల్ అనుమతులు, వర్క్ ఆర్డర్, కాంట్రాక్టర్ ఒప్పందం, బిల్లులు, నాణ్యతా పరీక్షల నివేదికలు, కొలతల పుస్తకం (ఎంబీ) తదితర

# సేవే లక్ష్యంగా.. గ్రామాభివృద్ధికి చేయూత

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సచివాలయానికి విలువైన పరికరాలు

**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సాంకేతిక సహకారం అందిస్తూ తమ వంతు కృషి చేస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మత్తి సాంబశివరావు తెలిపారు. శేరీరనసన్నపాలెం సచివాలయంలో ప్రజలకు సేవలందించేందుకు అవసరమైన ల్యాప్‌టాప్‌ను రూ.60 వేల విలువతో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. అదేవిధంగా బొల్లిగర్ల వెంకటేశ్వరరావు తనవంతు సహాయంగా రూ.43 వేల విలువైన కంప్యూటర్, ప్రింటర్‌ను సచివాలయానికి అందించారు. ఈ సందర్భంగా మత్తి సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాన్ని స్వర్ణ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని త్వరలోనే గ్రామంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సంపత్ కుమార్, మాజీ సర్పంచ్



అడపా అంజిబాబు, యుగేశ్వరరావు, లయన్స్ కార్యదర్శి అక్కినేని రాఘవేంద్రరావు, కోశాధికారి మత్తి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కల పాల రంగారావు, అక్కినేని శ్రీనివాస పణీంద్ర, పంచాయతీ కార్యదర్శి మహేష్, రుక్మాంగద, చలసాని వెంకటేశ్వరరావు, వీరమాచినేని నాగయ్య, మాకినేని శ్రీనివాసరావు, తుమ్మల నారాయణరావు తదితర లయన్స్ సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బొమ్మ బొరుసుకు పరమపద సోపానాలు ఆపరేషన్ ఆకర్ష




**విస్సన్నపేట,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** నేటి సమకాలీన ఆర్థిక రాజకీయ సామాజిక పరిస్థితులలో ఇతర పార్టీల ముఖ్య నేతలను ప్రజాప్రతినిధులను (ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎమ్మెల్సీలు రాజ్యసభ ఎంపీలు మున్సిపల్ కమిషనర్ జిల్లా పరిషత్ ఛైర్మన్ జడ్పిటిసి ఎంపిపి ఎంపీటీసీలను గ్రామ సర్పంచులు మరియు వార్డ్ మెంబర్లు ) తమ పార్టీలోకి ఆహ్వానించి చేర్చుకునే వ్యూహం అనాదిగా జరుగుతూ ఉండటం అందరికీ తెలిసిందే. తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) ఈ పదం తరచూ వార్తలలో నిలుస్తుంది.ఈ వ్యూహం వెనుక ఉన్న ప్రధానాంశాలు సర్వసాధారణంగా పలు కారణాలు కనిపిస్తూ ఉంటాయి. ఒకనాడు రాజకీయాలలో చక్రం తిప్పిన వారిని కొత్త నీరు వచ్చి పక్కకు నెట్టటం, ఎన్నికల ముందు నిన్ను మించిన వారు లేరన్న వారు ఎన్నికలు తర్వాత పట్టించుకోకపోవడం,ఫోన్లకు స్పందించక పోవడం, ఎలాంటి భరోసా లేకపోవడం బయట వ్యక్తిగా ట్రీట్ చేయడం, సభా మర్యాద సైతం లేక విసికి వేసారిన వారిని ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమంలో భాగంగా అయస్కాంత శక్తితో ఇనుప మొక్కను ఆకర్షించే చందంగా ఎన్నికల ముందు ఆపరేషన్ ఆకర్ష్ సహజంగా జరుగుతూనే ఉంటాయి.అనాధిగా దేశంలో జరిగే వీటి లక్ష్యాలు రాజకీయ బలాన్ని పెంచుకోవడం, ఎన్నికల్లో గెలిచిన తర్వాత అధికారాన్ని నిలబెట్టుకోవడానికి లేదా ప్రతిపక్షాన్ని బలహీనపరచడానికి రాజకీయ పార్టీలు ఈ వ్యూహాన్ని సహజంగా వినియోగిస్తూ ఉంటాయి. క్యాడర్‌లో మనోధైర్యాన్ని నింపడం,ప్రత్యర్థి పార్టీలకు చెందిన బలమైన నాయకులు తమ పార్టీలోకి రావడం వలన తమ పార్టీ గ్రాఫ్ పెరుగుతోందనే సంకేతాన్ని ప్రజలలోకి క్రింది కేడర్ కు పంపేందుకు దోహదపడుతుంది. సర్వ సాధారణంగా ఎన్నికల ముందు ఎన్నికల వ్యూహం లో భాగంగా గెలుపు అవకాశాలను పెంచుకోవడానికి స్థానికంగా బలం, ఇమేజ్ ఉన్న నాయకులను ఆకర్షించడం రాజకీయ చాణిక్యతకు నిదర్శనంగా ఉంటుంది. దేశంలో ఈ పథకంపై ఎన్ని విమర్శలున్న స్వలాభం కొరకు పార్టీలు మారడం అనేది సర్వసాధారణమైందని చెప్పాలి. దీనివలన అప్పటివరకు ఒక పార్టీ ఉన్న ఓటు బ్యాంకు వైరి వర్గానికి మారే పరిస్థితి కూడా ఒక్కొక్కసారి ఉండే అవకాశం ఉంటుంది. ఏదైనా 50 -50 ఛాన్స్ అని చెప్పవచ్చు. ఓటు బ్యాంకు బదిలీకి ఒక్కొక్కసారి ప్రభావితం కావచ్చు ఒక్కొక్కసారి వారి ప్రభావం పడకపోవచ్చు. ఏది ఏమైనా ఓటు అనే వజ్రాయుధంతో పోలింగ్ బూత్ లో ఓటర్ తీసుకునే అంతిమ నిర్ణయమే ఆయా పోటీ అభ్యర్థుల విజయపజయాలకు సూచిక అనేది తెలిసిందే.

# ఏపీటీడీసీ ఆధ్వర్యంలో..... విజయవాడ - వాడపల్లి- విజయవాడ ఒక రోజుటూర్ ప్యాకేజీ ప్రారంభం.....

- జండా ఊపి ప్రారంభించిన ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ

**విజయవాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఆధ్వర్యంలో విజయవాడ- వాడపల్లి - విజయవాడ వాహన బస్సును శనివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ కేంద్రం వద్ద ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. భక్తులకు, పర్యాటకులకు అధునాతన సౌకర్యవంతమైన రవాణా, ఆహార వసతులతో ప్రణాళికాబద్ధమైన తీర్థయాత్ర అనుభవాన్ని అందించటంలో భాగంగా ప్యాకేజీని రూపకల్పన చేసినట్లు ఆయన అన్నారు. ప్రతీ శనివారం ఉదయం 4 గంటలకు ప్రారంభమై రాత్రి 7 గంటలకు తిరిగి విజయవాడ చేరుకుంటామన్నారు. ప్యాకేజీ ధర పెద్దలకు రూ. 1,160/-, పిల్లలకు రూ. 1,000/- గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రుసుములో సౌకర్యవంత బస్సు రవాణా ఛార్జీలతో పాటు ఉదయం అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన వసతి కలిగి ఉంటాయని అన్నారు. ఆలయ దర్శనం టికెట్ ఛార్జీలను పర్యాటకులే స్వయంగా భరించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రత్యేక యాత్రను సద్వినియోగం చేసుకోవాలనుకునే భక్తులు మరియు పర్యాటకులు www.aptdc.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో గానీ, లేదా విజయవాడ బందర్ రోడ్, లెమన్ ట్రీ హోటల్ పక్కన ఉన్న




సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ (సి ఆర్ ఓ) వద్ద నేరుగా సంప్రదించి తమ సీట్లను ముందుగానే బుక్ చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడ్ జనరల్ మేనేజర్ టి ఎస్ వి నారాయణ తెలిపారు.

# స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్)పై జిల్లా స్థాయి వర్క్‌షాప్






**విజయవాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) కార్యక్రమం అమలు, గ్రామీణ పారిశుధ్యం, ఘన--ద్రవ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై కృష్ణా మరియు ఎన్టీఆర్ జిల్లాలకు సంబంధించిన జిల్లా స్థాయి వర్క్‌షాప్‌ను విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు కృష్ణా మరియు ఎన్టీఆర్ జిల్లాల నుండి డీడీఓలు, డీఎల్‌పీఓలు, ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు మరియు పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్--I నుంచి గ్రేడ్--ఎ వరకు అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ ఎం.సుధాకర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, ఘన--ద్రవ వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణ, కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ కార్యనిర్వహణాధికారి డాక్టర్ జె. అరుణ, కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి ఎం. ధనలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత, పారిశుధ్య ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

# ఇంటింటికీ టీడీపీ నేతలు.. పథకాలపై అవగాహన



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** రెండేళ్ల సుపరిపాలన-- సంక్షేమం కార్యక్రమంలో భాగంగా వీరవల్లి గ్రామంలో రెండో రోజు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అదే సమయంలో వారి సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు, ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, గన్నవరం అధికార ప్రతినిధి, మాజీ ఉపసర్పంచ్ లంక అజయ్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు బుగ్గ శివ, కార్యదర్శి రాయ మల్లికార్జునరావు, బూత్ ఏజెంట్లు ధర్మవరం వెంకట్రావు, ఈలప్రోలు నళినీకాంత్, నీటి సంఘం ఉపాధ్యక్షుడు మానికల శివాజీ, తోమంద్రు జోజి, వేగుంట మల్లికార్జునరావు, పోతునూరు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో శ్రీ మహాలక్ష్మీ యాగం...



**గుడ్లవల్లేరు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఆదివారం శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మె-యిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ శనివారం తెలిపారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహం, సకల ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు, ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు కలగాలనే సంకల్పంతో లక్ష్మీ యాగాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. యాగంలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, సంకల్పం, కలశ స్థాపన, లక్ష్మీదేవి ఆవాహనం, అష్టలక్ష్మి పూజ, వేద మంత్రోచ్ఛారణలతో హోమ కార్యక్రమాలు, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యాగానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# చార్జి తీసుకోనున్న ఇన్ చార్జ్ విజయ డైరీ చైర్ పర్సన్ వాణిశ్రీ నెక్కలపు



**విస్సన్నపేట,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రానికి చెందిన నెక్కలపు వాణిశ్రీ విజయ డైరీ ఇన్చార్జి చైర్పర్సన్ గా నియామకం కావడంతో 1981 -82 శ్రీ కావలి శంకరరావు జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు. తమతో చదువుకున్న తోటి విద్యార్థిని విద్యార్థులు విజయ డైరీ ఇన్చార్జి చైర్ పర్సన్ గా బాధ్యతలు తీసుకుంటున్న శుభ తరుణంలో అలనాటి 80 మంది విద్యార్థిని విద్యార్థులు కూటమి పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పాదయాత్ర

**సిపిఐ మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటపల్లి శంకర్.**



**జవహర్‌నగర్, ఆగస్టు 9:(వార్తా ప్రభ)** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, సిపిఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు జవహర్‌నగర్ ప్రాంతంలో గత మూడు రోజులుగా (ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు) చేపట్టిన పాదయాత్ర ఘనంగా ముగిసింది. ఈ పాదయాత్రలో భాగంగా నాయకులు, కార్యకర్తలు కోళ్ల ఫారం, బజరంగ్ కాలనీ, సిపిఐ కాలనీ, జ్యోతి నగర్, లక్ష్మీ నగర్, శ్రీరాంనగర్ కాలనీలలో విస్తృతంగా పర్యటించి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

**ముఖ్య నాయకుల ప్రసంగం:** ఈ సందర్భంగా సిపిఐ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి తోటపల్లి శంకర్ మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న ప్రభుత్వం సామాన్య, నిరుపేద ప్రజల ప్రయోజనాలను పక్కనబెట్టి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరల పెంపు, నిరుద్యోగం వంటి సమస్యలతో ప్రజలు అల్లాడుతుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ పాదయాత్ర ప్రచార కార్యక్రమంలో: తోటపల్లి శంకర్,సిపిఐ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి, నిమ్మల నరసింహులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, దర్శనం యాదగిరి సిపిఐ మండల కార్యదర్శి, పి. నరసింహ సిపిఐ సీనియర్ నాయకులు, అంబాల ఎల్లయ్య ఏఐటీయూసీ అధ్యక్షులు,డి. మల్లిక, సిహెచ్. మాధవి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌కు ముత్యాలమ్మ అమ్మవారి బోనాల ఉత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

**శాలువాతో సత్కరించి వేడుకలకు ఆహ్వానించిన ఆలయ కమిటీ, సంక్షేమ సంఘం నాయకులు**

**"హెచ్ఏఎల్ రాఘువేంద్ర కాలనీ ముత్యాలమ్మ ఆలయంలో ఘనంగా బోనాల నిర్వహణకు ఏర్పాట్లులి**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 8, (వార్తాప్రభ) :** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని హెచ్‌ఏఎల్ రాఘువేంద్ర కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించనున్న ఆదివారం బోనాల పండుగ ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌ను ఆలయ కమిటీ, సంక్షేమ సంఘ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవ ఆహ్వాన పత్రికను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని మనవి చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. రాఘువేంద్ర కాలనీలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాఢ బోనాల సందర్భంగా ప్రత్యేక పూజలు, బోనాల ఊరేగింపు మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పవిత్ర వేడుకల్లో అమ్మవారి దర్శనం కోసం, బోనాలు సమర్పించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే విచ్చేసి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ ఆహ్వానం పలికిన వారిలో ఆలయ కమిటీ చైర్మన్ టి. రాజేశ్వర్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంట సిద్దిరాములు, ప్రధాన కార్యదర్శి తోకల నగేష్ రెడ్డి, పోగు సమ్మయ్య నేత తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాస బోనాల జాతరకు కేటీఆర్‌కు ఆహ్వానం



**మల్కాజ్‌గిరి, ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో నిర్వహించనున్న ఆషాఢ మాస బోనాల జాతరకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే గౌరవ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారిని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఆషాఢ మాస బోనాల జాతర, ఫలహారం బండి ఊరేగింపు విశేషాలను కేటీఆర్ గారికి ఎమ్మెల్యే వివరించారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆహ్వానాన్ని స్వీకరించిన కేటీఆర్ గారు, బోనాల జాతర ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి హాజరయ్యేందుకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, జంగరాజు, శ్రీకాంత్ యాదవ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు-10 న జరిగే "జైల్ బరో" కు మద్దతు తెలిపిన -భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ.ఎఫ్.టి.యు)

**జాతీయ కార్యదర్శి షేక్ షావలి, రాష్ట్ర అధ్యక్షులు కె.కిషన్ పంపిన పత్రిక ప్రకటనలో వెల్లడి.**





**జవహర్ నగర్, ఆగస్టు 9:(వార్తా ప్రభ)** కేంద్రంలో బీజేపీ నరేంద్రమోదీ, అమిత్ షాల ప్రభుత్వం చేపట్టిన రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగష్టు-10 న జరిగే దేశవ్యాప్తంగా జైల్ బరో కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుకు భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ.ఎఫ్.టి.యు) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె.కిషన్ నేడొక ప్రకటనలో తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. 2026, ఆగష్టు-8, శనివారం రోజున విలేకరులకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో జరుగుతున్న కార్యక్రమానికి అన్నివర్గాల ప్రజలు తమ సంపూర్ణ నైతిక మద్దతును అందజేయాలని వారు ఈసందర్భంగా విజ్ఞప్తి చేశారు. సీ2౦50% ఫార్ములా ప్రకారం ఎం.ఎస్.పి. కి చట్టబద్ధ భద్రత మరియు ప్రభుత్వ కొనుగోలు హామీ కల్పించాలని, రైతు రుణాలను పూర్తిగా మాఫీ చేసి, రైతుల జీవనోపాధిని దెబ్బతీసే ఇండియా, యూఎస్ సహా అన్ని రకాల స్వదేశీ, విదేశీ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు కనీస వేతనం, సామాజిక భద్రత కల్పించి, కార్పొరేట్లకు లాభాలు, రైతులకు నష్టాలు చేకూర్చే విధానాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కోరారు. నాలుగు కార్మిక లేబర్ కోడ్లను, 2025 విద్యుత్ సవరణ చట్టాలను రద్దుచేయాలని లేదంటే సంయుక్త కిసాన్ మోర్చా, మరో పది జాతీయ కార్మిక సంఘాలు భవిష్యత్తులో చేపట్టబోయే రైల్ రోకో, రాస్తా రోకో లాంటి తదితర ప్రజా ఉద్యమాలకు గురికాక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అప్రజాస్వామిక ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్థి పలికేలా నరేంద్రమోదీ ప్రభుత్వంపై వివిధ సెక్షన్ల ప్రజానీకంతో పాటు రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# జవహర్ నగర్ చంద్రపురి కాలనీ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన తోటకూర వజ్రేష్ యాదవ్.**





**జవహర్ నగర్, ఆగస్టు 9:(వార్తా ప్రభ)** మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కీసర సర్కిల్ పరిధిలోని చంద్రపురి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌నగర్ మాజీ ఎంపీటీసీ పరశురాం , బిఆర్ఎస్ వి అధ్యక్షులు నర్ర మహేష్ , యువజన నాయకులు బబ్లూ ముదిరాజ్, రాహుల్ కదం ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై, పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ఉచిత విద్యుత్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కుటుంబంలోకి చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి సదానంద్, రాష్ట్ర మహిళా కార్యదర్శి అనంతలక్ష్మి, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు ముదిరాజ్, కుతాడి శ్రీకాంత్, కుతాడి సాయికుమార్, జమాల్పూర్ నవీన్ కుమార్, ఏఎంసి డైరెక్టర్, వి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు ముదిరాజ్, నాయకులు బల్లి శ్రీనివాస్, కారింగుల రాజు గౌడ్, ఈగ రాజు ముదిరాజ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లా వినయ్ కుమార్, గోనె చిట్టిబాబు, రజిత గోపాల్, విజయ్ రాయ్, గండి సునీత, బొబ్బిలి మంజుల, బూడిద వెంకటేష్, అలివేలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే "లీ ఫౌండేషన్" ధ్యేయం.

- నారాయణగూడలో లీ ఫౌండేషన్ అధ్వర్యంలో ఎముకలు,కీళ్ళకు ఉచిత వైద్య శిబిరం.
- ఆరోగ్యం పై ప్రజలు ప్రత్యేక దృష్టి పెట్టాలి.
- పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి.
- లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి.





**నారాయణగూడ/హైదరాబాద్, ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చుని,ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లీ ఫౌండేషన్ ధ్యేయమని ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. లీ ఫౌండేషన్ మరియు మారుతి ఏజెన్సీ సంయుక్త నిర్వహణలో నారాయణగూడలోని మారుతి ఏజెన్సీ ప్రాంగణంలో ఉచిత ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో సుమారు 130 మందికి పైగా పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో నిర్వహించిన పరీక్షలు మానవమితి కొలతలు , నడుము మరియు నిరుపు కొలతలు, హ్యాండ్ గ్రిప్ , హిమోగ్లోబిన్ , రాండమ్ బ్లడ్ షుగర్ , రక్తపోటు , శరీర ఉష్ణోగ్రత, బాడీ కాంపోజిషన్ , మరియు బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం హాజరైన ప్రతి ఒక్కరికి వ్యక్తిగత వైద్య సలహాలు ఉ మందుల పంపిణీ చేశారు. పరీక్షల అనంతరం డాక్టర్ మరియు న్యూట్రిషనిస్ట్ రోగుల నివేదికలను పరిశీలించి, వారి ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుచుకోవాలో తగిన సలహాలు అందించారు. అనంతరం బాధితులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలా రాణి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఉరుకుల,పరుగుల జీవనంలో కనీసం ఆహారం తీసుకొవడంపై కూడా ప్రజలు దృష్టి పెట్టకపోవడం బాధకరమైన విషయమన్నారు,మనిషి మెరుగైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని,నాణ్యమైన ఆహారం,పోషకాలు కలిగిన పదార్థాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకొవడం సాధ్యమౌతుందని లీలారాణి వివరించారు. ఈ కార్యక్రమంలో లీ హెల్త్ మేనేజర్ సురేష్, క్యాంప్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి మరియు సరోజిని, క్లినికల్ న్యూట్రిషనిస్టు మాధురి, శివ ప్రియ, శాంతి, లీ ప్రతినిధులు గౌరవ్, అజిత్ మరియు లీ టీమ్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే మారుతి ఏజెన్సీ అధినేత రత్నేష్ కుమార్ అగర్వాల్, మధు అగర్వాల్ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించారు. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది..

# "హర్ ఘర్ తిరంగా"కార్యక్రమం విజయవంతం చేద్దాం.

**ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసే విధంగా ప్రజలలో దేశభక్తి భావాన్ని పెంపొందించండి - బిజెపి నాయకుల పిలుపు**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 8 (వార్తాప్రభ) :** హాఫీజ్‌పేట్ డివిజన్ హుడా కాలనీలో 'హర్‌ఘర్ తిరంగా' కార్యక్రమం సన్నాహక సమావేశం నిర్వహించారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,హర్‌ఘర్ తిరంగా కన్వీనర్ డాక్టర్ అజిత్‌కుమార్ సేనాపతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆగస్టు 10 నుంచి 15 వరకు నిర్వహించే 'హర్‌ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ప్రతి బూత్, ఇంటింటికీ తీసుకెళ్లాలని అజిత్‌కుమార్ సేనాపతి పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. డివిజన్ నుంచి బూత్ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు దేవాల్ యాదవ్, రవి గౌడ్, ఆళ్ల వరప్రసాద్, పార్వతి, పవన్, మారేళ్ల వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాత్రో, రాజు యాదవ్, నిర్మల, చుక్క శ్రీను, సుబ్బారావు, బాలరాజు, మోహన్ ముదిరాజ్, నవీన్, రామచంద్ర యాదవ్, శేఖర్ ముదిరాజ్, రాంరెడ్డి, అశోక్ ముదిరాజ్, స్వామి, సాయి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## పదిహేను రోజుల క్రితం తప్పిపోయిన దివ్యాంగుడు అఖిల్ ను తల్లి ఒడికి చేర్చిన జవహర్ నగర్ పోలీసులు.



**జవహర్ నగర్, ఆగస్టు 9:(వార్తా ప్రభ)** కీసర సర్కిల్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోగత నెల 26వ తేదీ ఆదివారం రోజు అంబేద్కర్ నగర్ లోని తన నివాసం నుండి బయటికి వెళ్లిన అఖిల్ కనబడకుండా పోవడంతో తల్లితండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై పలు వార్తా పత్రికలు, చానల్లలో వచ్చిన కథనానికి స్పందించిన జవహర్ నగర్ ఠాణా సీఐ సైదులు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. తన పేరును గాని, అడ్రస్ గానీ, కనీసం తల్లిదండ్రుల ఫోన్ నెంబర్ గాని తెలపలేని దీన స్థితిలో ఉన్న 24 ఏళ్ల అఖిల్ ను పట్టుకోవడాన్ని పోలీసులు ఛాలెంజ్ గా తీసున్నారు. మొదటగా పోలీసులు అంబేద్కర్ నగర్ నుండి బోయిన్పల్లి వరకు ఉన్న సుమారు 100 కు పైచిలుకు సీసీ కెమెరాలను జల్లెడ పట్టి అక్కడి ప్రాంతంలోనే తిరుగుతున్నట్టుగా నిర్ధారించుకున్నారు. పోలీసులు ఒకవైపు ముమ్మరంగా వెతుకుతూనే ఎంతో చాకచక్యంగా మున్సిపల్ సిబ్బందికి సమాచారాన్ని చేరవేయడంతో శనివారం ఉదయం బాలానగర్ లోని మున్సిపల్ సిబ్బంది ఒకరు అర్ధనగ్నంగా తిరుగుతున్న అఖిల్ సమాచారాన్ని జవహర్ నగర్ పోలీసులకు అందించారు. వెంటనే స్పందించిన సిఐ సైదులు ఒక ప్రత్యేక బృందాన్ని బాలానగర్ కు పంపించారు. అక్కడికి వెళ్ళిన పోలీసులు అర్ధనగ్నంగా ఉన్న అఖిల్ కు బట్టలు తొడిగి కారులో ఠాణాకు తీసుకువచ్చి అతని తల్లితండ్రులకు అప్పజెప్పారు. దీంతో ఒక్కసారిగా ఆ తల్లిదండ్రుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా వారు తప్పిపోయిన తమ బాబు దొరకడానికి సహకరించిన పోలీసు ఉన్నతాధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రశాంత వాతావరణంలో బోనాల పండుగలు జరిపించండి. -బీజేపీ శ్రేణులు




**కూకట్ పల్లి, ఆగస్ట్ 8(వార్తాప్రభ):** వెంకటేశ్వర్ నగర్‌లో బోనాల పండుగ సందర్భంగా ప్రతి బస్తీలో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు పంతంగి బాలు యాదవ్,జిల్లా కార్యవర్గ సభ్యులు భూపాల్ రెడ్డి,డివిజన్ జనరల్ సెక్రటరీలు శ్రీకాంత్ యాదవ్,శివశంకర్,డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్,డివిజన్ కిసాన్ మోర్చా మహేందర్, డివిజన్ సెక్యూరిటీ నరేందర్ తదితర డివిజన్ నాయకులు పాల్గొని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.



**కూకట్ పల్లి, ఆగస్ట్ 8(వార్తాప్రభ):** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాల వద్ద నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం ( ట్రస్మా ) మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. జగద్గిరిగుట్ట మగ్దుం నగర్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజానీకం అత్యధికంగా నివసించే జగద్గిరిగుట్ట లాంటి ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సీజన్ వ్యాధులు అత్యధికంగా ప్రబలే అవకాశం ఉన్న ప్రస్తుత వాతావరణం లో ఈ శిబిరం మరింత దోహదపడుతుందని ఆశోభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల చెందిన వైద్య బృందం విద్యార్థులకు, స్థానికులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో పద్మావతి నీలంశెట్టి,లయన్ జీత్, సుబ్రహ్మణ్యం రమేష్ బాబు,నర్సిములు, భాషా,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## విశాఖకు బిగ్ అలెర్ట్.... అంతా కలిస్తేనే మేలు !

విశాఖ దేశంలోని టైర్ టూ మెగా సిటీస్ జాబితాలో ఉంది. అయితే మహా నగరాల వారసత్వం కూడా విశాఖకు వచ్చేసింది అని అంటున్నారు. దేశంలోని అనేక ప్రధాన నగరాలను పట్టి పీడిస్తున్న వాయు కాలుష్యం విశాఖను సైతం ఇబ్బంది పెడుతోంది. స్వచ్ఛమైన గాలి కోసం విశాఖ కృషి చేయాల్సిన అవసరాన్ని ఈ కాలుష్యం గుర్తు చేస్తోంది. అదే సమయంలో విశాఖలో గాలి నాణ్యతను మెరుగుపరచుకోవాల్సిన హెచ్చరికలను కూడా నిపుణులు జారీ చేస్తున్నారు. పొల్యూషన్ హాట్ స్పాట్స్ గా : ఇప్పటికి పాతిక లక్షల దాకా జనాభా ఉన్న విశాఖ సమీప భవిష్యత్తులో మరింతగా పెరిగే అవకాశం ఉంది. దాంతో పాటుగానే కాలుష్యం కూడా హెచ్చు కానుంది అని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే విశాఖలో పొల్యూషన్ హాట్ స్పాట్స్ ని పెద్ద ఎత్తున గుర్తించారు. అక్కడ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించి సాధారణ పరిస్థితులు తీసుకుని రావాల్సిన అవసరం ఉంది, దీని మీదనే ప్రస్తుతం ప్రభుత్వాలు యాక్షన్ ప్లాన్ ని సిద్ధం చేశాయి. జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం (ఎన్‌సీఏపీ) కింద ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అమలు కమిటీలు ఈ యాక్షన్ ప్లాన్ లో భాగం అవుతున్నాయి. ఇదిలా ఉంటే ఎన్‌సీఏపీ లక్ష్యాలకు అనుగుణంగా విశాఖ మహా నగరంలో వాయు కాలుష్య స్థాయిలను తగ్గించేందుకు అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళికలను వేగవంతం చేయాలని అధికారులు కోరుతున్నారు. నగరంలో గుర్తించిన ప్రధాన కాలుష్య హాట్‌స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ జంక్షన్లను అభివృద్ధి చేయడంతో పాటు, రహదారుల మెరుగుదలకు కృషి, అలాగే హరితాభివృద్ధి, రోడ్డు శుభ్రపరిచే యంత్రాల వినియోగం, నీటి ఫౌంటెన్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలన్న ఎన్‌సీఏపీ లక్ష్యాలను విశాఖలోని పొల్యూషన్ హాట్ స్పాట్స్ లో అమలు చేయనున్నారు. ఇక విశాఖకు అతి పెద్ద పొల్యూషన్ హాట్ స్పాట్ గా పోర్టు ప్రాంతాలు ఉన్నాయి. ఇక్కడ అను నిత్యం దుమ్ము, ధూళి వ్యాప్తి చెందుతూండడం వల్ల కాలుష్యం పెరగకుండా సంబంధిత సంస్థలు నిర్దేశిత పర్యావరణ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే బల్క్ కార్గో నిర్వహణ, రవాణా కార్యకలాపాల్లో కాలుష్య నియంత్రణ చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరాన్ని గుర్తించారు. ూా దేశంలో కాలుష్య నగరాలైన ఢిల్లీ, ముంబయి వంటివి కాలుష్యానికి హెచ్చరికలుగా నిపుణులు పేర్కొంటున్నారు. ఆ తరహా కాలుష్యం విశాఖను ముంచెత్తకుండా కాపాడుకోవాల్సి ఉందని అంటున్నారు. ఈ విషయంలో బాధ్యత కేవలం అధికారులు ప్రభుత్వాలదే కాదు ప్రతి శాఖపైన ప్రతి సంస్థపైన ప్రతి పౌరుడిపైన ఉందని ఉందని ఎన్‌సీఏపీ జిల్లా కమిటీ స్పష్టం చేస్తోంది. విశాఖలో స్వచ్ఛమైన వాతావరణాన్ని పరిరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన నగరాన్ని అందించాలని మేధావులు పర్యావరణ హితైషులు సూచిస్తున్నారు. విశాఖ నగరంలో వాయు నాణ్యత పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు అదనంగా మూడు నిరంతర వాయు నాణ్యత పర్యవేక్షణ కేంద్రాల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎన్‌సీఏపీ సంబంధిత అధికారులకు సూచించింది. విశాఖ నగరంలో ప్రస్తుతం పీఎం-10, పీఎం-2.5 స్థాయిల తగ్గింపునకు అవసరమైన చర్యలను మరింత పటిష్టం చేయాల్సి ఉంది. వాయు కాలుష్య నియంత్రణ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల కోసం ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులను మరింతగా భాగస్వాములను చేయాలని ఎన్‌సీఏపీ కోరుతోంది. అదే విధంగా శాస్త్రీయ అధ్యయనాలు అవగాహన కార్యక్రమాలతో పాటు ఫీల్డ్ పరిశీలనలు కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాల ద్వారా యువతలో అవగాహన ద్వరా వారి భాగస్వామ్యం పెరగడం వల్లనే కాలుష్య నియంత్రణ చర్యలు మరింత ఫలితాలను ఇస్తాయని ఎన్‌సీఏపీ అభిప్రాయపడుతోంది.

## భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి రంగులు




**పెనుగంచిప్రోలు – ఆగష్టు 8( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు డౌన్ సెంటర్లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం రంగులు పోయి ఉండడంతో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య కారులో వస్తూ గత రెండు నెలలుగా విగ్రహం వైపు చూస్తూ వస్తూ ఉన్నారు. విగ్రహానికి పెనుగంచిప్రోలు గ్రామంలో ఎవరో ఒకరు రంగులు వేస్తారని చూశారు. కానీ ఆ విగ్రహం అలాగే ఉండడంతో ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య తెదేపా నాయకుడు లగడపాటి ప్రవీణ్ ను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి వెంటనే రంగులు వేయవలసిందిగా కోరారు. ప్రవీణ్ వెంటనే మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి రంగులు వేయడంతో ఆ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తపరిచినారు. ఈ సందర్భంగా డౌన్ సెంటర్ ప్రజలు ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్ తాతయ్యకి కృతజ్ఞతలు తెలిపినారు.

## చుంచు రమేష్ బాబు ను ఘనంగా సన్మానించిన నాయి బ్రాహ్మణులు....



**పెనుగంచిప్రోలు – ఆగష్టు 8( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఎన్నికైన చుంచు రమేష్ బాబు ని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం కళ్యాణ కట్ట నాయి బ్రాహ్మణ సంఘం వారు శనివారం ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే నాయి బ్రాహ్మణ కులాన్ని గుర్తించి మాకు ట్రస్ట్ బోర్డ్ లో అవకాశం కల్పించినందుకు గాను కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేశఖండశాల అధ్యక్షులు కొలిపాక బ్రహ్మం. కొలిపాక వెంకటరావు ఏలూరి శ్రీనివాసరావు కొలిపాక రాము. కొలిపాక నాగేశ్వరరావు ఉప్పు నరసింహారావు కొలిపాక చిన్న రంగారావు ఉప్పు లక్ష్మీనారాయణ ఏలూరి చిన్న నాగబాబు ఏలూరి గోపి రామవరపు అనీష్ కొమ్మవరపు అర్జున్ రావు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# డిపో సమస్యల పరిష్కారంలో పెద్దిరాజు సేవలు అభినందనీయం

### ఏపీఎస్ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ మేనేజర్‌కు బీసీ సంక్షేమ సంఘం ఘన సత్కారం



**మచిలీపట్నం ఆగస్టు 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీఎస్ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ మేనేజర్‌గా పదోన్నతి పొందిన పెద్దిరాజును బీసీ సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. మచిలీపట్నం డిపో మేనేజర్‌గా పనిచేసిన సమయంలో ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షుడు శేకుబోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. మచిలీపట్నం డిపో మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించిన పెద్దిరాజుకు పదోన్నతి లభించడం పట్ల అభినందనలు తెలిపారు. డిపో మేనేజర్‌గా ఆయన సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అర్థం చేసుకుని తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేశారని కొనియాడారు. బీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి మేరకు మచిలీపట్నం డిపో నుంచి విజయవాడ, గుడివాడ, మొవ్వ, గుడ్లవల్లేరు మండలాలకు నడిచే బస్సుల సమయ పట్టికను చలరాస్తాలో ఏర్పాటు చేయించడంలో పెద్దిరాజు చొరవ చూపారని తెలిపారు. ప్రయాణికులకు బస్సుల సమయాలపై స్పష్టత కలగడంతో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి స్పందించిన పెద్దిరాజుకు బీసీ సంక్షేమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భోగిరెడ్డి సుభాని, నిక్కు రాధాకృష్ణ, నరిశెట్టి రత్తయ్య, బోయిన సుబ్రహ్మణ్యం, బచ్చుల నాని, బి. ప్రసాద్, సీహెచ్. కోటేశ్వరరావు, బి. నాగరాజు, ఎన్. బాబు, జి. దుర్గాప్రసాద్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం

### – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి వెల్లడి



**విజయవాడ, ఆగస్టు 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మహిళా విభాగపు అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి తెలిపారు. విజయవాడ లోని రాష్ట్ర సంఘ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి ఈ సమావేశాన్ని నిర్వహించమున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగుల హక్కుల సాధన, సంఘటిత శ్రమ, సామాజిక ప్రగతి సాధనే లక్ష్యంగా ఈ సదస్సు సాగనుందని, ఈ ప్రతిష్టాత్మక సమావేశానికి ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సారథి కె.ఆర్. సూర్యనారాయణ నాయకత్వంలో సభా నిర్వహణ బాధ్యత వహించనున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారికి కల్పించాల్సిన వసతులు, సంఘంలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై ఈ సమావేశంలో కీలక తీర్మానాలు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

# గంగానమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని 120ఏళ్ల రావి చెట్టు కూలి చిన్నారికి గాయాలు.





**చల్లపల్లి: అవనిగడ్డ: ఆగష్టు 8(వార్తాప్రభ ప్రతినిధి)** 120ఏళ్ల రావి చెట్టు విరిగి ఇంటిపై పడటంతో నిద్రిస్తున్న చిన్నారి గాయాలైన ఘటన కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం పాగోలులో జరిగింది. శనివారం తెల్లవారుజామున పాగోలు గ్రామ పంచాయతీ వెనుక ఉన్న శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయం ఆవరణలో ఉన్న 120సంవత్సరాల వయసు కలిగిన భారీ రావి చెట్టు ఆకస్మాత్తుగా కూలిపోయింది. విరిగిన చెట్టు రోడ్డుకు అవతల ఉన్న రేషన్ డీలర్ పాగోలు కళ్యాణి -రాధాకృష్ణ కుటుంబం నివసించే రేకుల పైకప్పు కలిగిన ఇంటి ఆవరణలో పడింది. భారీ చెట్టు కావటంతో బరువైన కొమ్మలు వారి ఇంటిపై పడి, ఈ ధాటికి పైకప్పు రేకులు పగిలిపోయాయి. ఇంటి గోడ విరిగి రాళ్లు లోపల ఉన్న మంచంపై నిద్రిస్తున్న వారిపై పడ్డాయి. ప్రమాదంలో రాధాకృష్ణ, కళ్యాణి, పెద్ద కుమార్తె స్వల్ప గాయాలకు గురి కాగా, వారి రెండో కుమార్తె ఆరేళ్ళ చర్విత్రశ్రీ తీవ్ర గాయాలకు గురైంది. ఆమెను చికిత్స నిమిత్తం హుటాహుటీన మచిలీపట్టణం ఆసుపత్రికి తరలించారు. చెట్టు విద్యుత్ తీగలపై పడి ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగటంతో విద్యుత్ సిబ్బంది పునరుద్దరణ చర్యలు చేపట్టారు. గంగానమ్మ ఆలయం ఆవరణలో 120ఏళ్లుగా పూజలు అందుకుంటున్న భారీ రావి చెట్టు కూలిపోవటంతో గంగానమ్మ అమ్మవారి కమిటీ పెద్దలు మేకా కమలాకర్ రావు (పెద్దబ్బాయి), వక్కలగడ్డ శివరామకృష్ణ, మేకా శ్రీనివాసరావు, మేకా వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో రావి చెట్టును శాస్త్రోక్తంగా తొలగింపు పనులు చేపట్టారు.

# రైజ్ రెక్కలతో మహిళల విజయ విహంగం

### – విజయవంతంగా నడుస్తున్న పారిశ్రామిక యూనిట్లు – గ్రామీణ ఇంక్యుబేషన్ సెంటర్‌గా ఎదుగుతున్న ప్రత్యేక కేంద్రం – ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త దార్శనికత దిశగా అడుగులు – జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 08(వార్తా ప్రభ ప్రతినిధి):** మహిళల్లో దాగిఉన్న వ్యాపార నైపుణ్యాలను వెలికితీసి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా రైజ్ కేంద్రం విశేషంగా కృషిచేస్తోందని.. గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం, మార్కెటింగ్ అవకాశాలను అందిస్తూ రైజ్ కేంద్రం ఒక ప్రత్యేక గ్రామీణ ఇంక్యుబేషన్ సెంటర్‌గా ఎదుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో జరిగిన సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌పోను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. రైజ్ కేంద్రం చేయూతతో ఏర్పాటుచేసిన పారిశ్రామిక యూనిట్ల ఉత్పత్తులతో ఏర్పాటుచేసిన 27 స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన దిశగా చేస్తున్న ప్రయాణంలో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికత అయిన ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త మైలురాయిని చేరుకునేందుకు రైజ్ కేంద్రం కీలక ముందడుగా నిలుస్తోందన్నారు. ఈ కేంద్రంలో ప్రతిరోజూ శిక్షణ కార్యక్రమాలతో పాటు ప్రతి శనివారం వర్క్‌షాప్‌లు, ఎప్పటికప్పుడు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటుచేసి విజయవంతంగా ముందుకెళు _న్నారన్నారు. ఆలోచన నుంచి ఆచరణ వరకు:రైజ్ కేంద్రం ద్వారా మహిళలు తమలోని నైపుణ్యాలను ఉపాధి అవకాశాలుగా మలుచుకునేలా ప్రోత్సహించడంతో పాటు, చిన్నస్థాయి వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన సహకారం అందిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ చెప్పారు. మైక్రో, మినీ ఫుడ్ ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వంటివాటిలో స్వయం ఉపాధి నుంచి పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్న మహిళల విజయాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలు ఉద్యోగాల కోసం ఎదురుచూసే స్థాయి నుంచి, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగేలా రైజ్ కేంద్రం దోహదపడుతోందని అన్నారు. మహిళల ఆర్థిక సాధికారత.. కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని తెలిపారు. స్థానికంగా లభించే వనరులు, నైపుణ్యాలు, మహిళల సామర్థ్యాలను సద్వినియోగం చేసుకుని విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, బ్రాండింగ్‌పై దృష్టిసారించేలా చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, మార్కెట్ అవకాశాలతో అనుసంధానం కల్పిస్తూ వారి యూనిట్లు స్థిరంగా అభివృద్ధి చెందేలా రైజ్ తోడ్పాటునందిస్తున్నట్లు వివరించారు. సమాజంలో పారిశ్రామికరంగంలో విజయవంతంగా ముందుకెళ్తున్న ఎందరో మహిళలు మార్గదర్శులుగా వ్యవహరిస్తూ పీ4 స్ఫూర్తిని చాటిచెబుతున్నారని, రిసోర్స్ పర్సన్స్‌గా సేవలందిస్తున్నారని వివరించారు.

# పల్లె ప్రజలకు ఉచిత వైద్యం.. తొండవాడలో బాలాజీ వైద్య బృందం సేవలు



**చంద్రగిరి ఆగస్టు 8 :(వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని తొండవాడ సత్యసాయి సేవా సంస్థ ఆవరణలో బాలాజీ వైద్య కళాశాల, ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బాలాజీ ఆసుపత్రికి చెందిన డాక్టర్లు బ్రహ్మానందం, యజ్ఞనారాయణ, మాధవి, తాజ్, పృథ్వీ రాజ్, మనీష్‌లు పాల్గొని గ్రామస్థులకు, రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పేషెంట్ వెల్ఫేర్ కార్యక్రమంలో భాగంగా శ్రీ జగన్ నాయుడు రోగుల సేవా కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉమాపతిరెడ్డి, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ బోర్డు సభ్యుడు ఎం.గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు పులికంటి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, జల్లి బాల కిషోర్, మణికంఠ యాదవ్, సుదర్శన్, సాయి, ఆనంద్, మాలిక్, వెంకట చెన్నయ్య, దేవిడ్‌తో పాటు గ్రామ మహిళలు మల్లీశ్వరి, సుశీల, తేజోవతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ రెండేళ్ల సంక్షేమం - అభివృద్ధిపై ఇంటింటి ప్రచారం



**మచిలీపట్నం ఆగస్టు 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ నిర్వహిస్తున్న "కూటమి 2 ఏళ్ల సంక్షేమం -- అభివృద్ధి" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలోని పోతిరెడ్డిపాలెం, పిల్లరిసెట్టిపాలెం, పోతేపల్లి పంచాయతీలోని 24, 27వ బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ప్రజా సంక్షేమం -- రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గోపు సత్యనారాయణ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లే విధంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి తలారి సోమశేఖర్, చిలకలపూడి పిఎసిఎస్ చైర్మన్ మేక గంగాధరరావు, కాటం మధు, కమ్మిలి మధు, అలాగే కాగిత సుబ్రహ్మణ్యం, కాగిత శేషు, కాసాని విష్ణు, మట్ట గణపతి, పామర్తి చిన్ని, కాగిత శ్రీరామ్, పృథ్వీ, ఈశ్వర్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో ఇంటింటి ప్రచార కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు నాయకులు తెలిపారు.

## చిరమన లో రీసర్వేపై గ్రామసభ




**అనుమసముద్రంపేట ఆగష్టు 08 (వార్తాప్రభ)** ఏఎస్పేట మండలం చిరమన గ్రామంలో రీ సర్వే పై శనివారం గ్రామసభను నిర్వహించారు. మండల తహసిల్దారు జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన గ్రామ ప్రజలతో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు రీ సర్వే గురించి వివరించారు ప్రజలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అజిజ్ సచివాలయ సర్వేయర్ విఆర్వో సిబ్బంది పాల్గొన్నారు మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీహరి నాయుడు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జింజేరు లో బీజేపీ మండల సమావేశం



**పెడన ఆగస్టు 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బీజేపీ కృష్ణా జిల్లా పెడన మండల కమిటీ సమావేశం శనివారం గౌడపాలెం జింజేరు గ్రామం లో పార్టీ మండల అధ్యక్షులు పరసా అంజయ్య అధ్యక్షన జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా బీజేపీ పార్టీ రాష్ట్ర సెక్రటరీ బోగిరెడ్డి ఆదిలక్ష్మి జిల్లా అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ జిల్లా సెక్రటరీ పామార్తి రామకృష్ణ పాల్గొని పెడన మండల కమిటీ సమావేశం నిర్వహించారు..వారు సర్ గురించి కార్యకర్తలకు అవగాహనా కల్పించారు స్థానిక ఎన్నిక గురించి చర్చించారు బీజేపీ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు..కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా సెక్రటరీ పరసా శశిదర్ మండల ఉపఅధ్యక్షులు మేక బోగేశ్వరరావు మండల సెక్రటరీ పరసా పనేంద్ర కుమార్ బీజేపీ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు.

## చిన్న ఉల్లింగీపాలెంలో రుద్రార్చన - సిందూరార్చ



**పెడన/మచిలీపట్నం ఆగస్టు 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో చిన్న ఉల్లింగిపాలెంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శనివారం నాడు రుద్రార్చన -- సిందూరార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో కూనపురెడ్డి శ్రీనివాసరావు ఘంటసాల సురేష్ లంకిశెట్టి నీరజ దూళిపాల రాము జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం ప్రసన్నాంజనేయులు సుభాషిణి రవివర్మ మోహనరావు రాజేష్ నరేష్ సుబ్రహ్మణ్యం నాంచారయ్య కుర్మానేని వంశీ వర్రె రాజశేఖర్ ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 52 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని రుద్రార్చన -- సిందూరార్చన నిర్వహించారు. భగవంతుని పట్ల భక్తితో పాటు మాతృభూమి పట్ల భక్తి, సమాజం పట్ల బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని కార్యక్రమంలో సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను జిల్లా ప్రభారి పీవీఎస్ నాయుడు మరియు జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ అభినందించారు.

# అన్ని వర్గాలకు కూటమి దగా

**ఇచ్చిన డీఎస్సీ ఉద్యోగాల్లోనూ అర్హులకు మోసం**
**ముగిసిన వైఎస్సార్సీపీ రిలే నిరాహారదీక్షలు**
**సోమవారం భారీ ర్యాలీ జయప్రదానికి పిలుపు**





**ఆత్మకూరు ఆగస్టు 08 (వార్తాప్రభ)** ఎన్నికల సమయంలో మహిళలు విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యోగులు పేద మధ్యతరగతి వర్గాలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీల అమలును విస్మరించి అన్ని వర్గాలను మోసం చేస్తోందని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు శనివారం ముగిశాయి. తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. చివరి రోజు ఆత్మకూరు టౌన్ రూరల్ మర్రిపాడుకు చెందిన వైఎస్సార్సీపీ యుజవన విద్యార్థి విభాగ నాయకులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు కూనం సుధాకర్ రెడ్డి వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య పార్టీ రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి అంబటి కృష్ణారెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి మర్రిపాడు మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వరరెడ్డి గడ్డం శ్రీనివాసులరెడ్డి షేక్ రహీం ఏఎస్ పేట ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి షేక్ పర్వీన్ ఆంద్రా రాజశేఖర్ రెడ్డి సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు జీ బాల అంకయ్య తదితరులు దీక్ష శిబిరంలో కూర్చున్న నాయకులకు పూలమాలలు వేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు నందా ఓబులేసు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి పంచాయతీరాజ్ విభాగ కన్వీనర్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి మర్రిపాడు మండల యువత అధ్యక్షుడు చంద్రా నారాయణస్వామిలు మాట్లాడారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెప్పిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను పక్కన పెట్టారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కాపు నేస్తం సహా వివిధ సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక సహాయం అందించామని స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహించామని తెలిపారు. ప్రస్తుతం సంక్షేమ పథకాలకు కోతలు విధించడం వల్ల మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని గతంలో ఈ పథకం ద్వారా విద్యార్థుల చదువులకు ఆర్థిక భరోసా లభించేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో అందకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి అర్హులైన ప్రతి విద్యార్థికి సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామని పరిశ్రమలు పెట్టుబడులు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు పెంచుతామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఇంతకాలం గడిచినా వాస్తవంగా ఎన్ని కొత్త ఉద్యోగాలు కల్పించారో ఎన్ని పరిశ్రమలు తీసుకొచ్చారో ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. యువతకు రాజకీయ ప్రకటనలు కాకుండా ఉద్యోగాలు కావాలని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి లక్షా ముప్పై వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాల్లో నియామకాలు చేపట్టిశీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన నియామకాలపై విమర్శలు చేయడం కాకుండా ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేసిందో చెప్పాలని అన్నారు. డీఎస్సీ అభ్యర్థుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఉద్యోగం కోసం కష్టపడి చదువుతున్న అభ్యర్థులు కుటుంబ బాధ్యతలను సైతం పక్కనపెట్టి పరీక్షలకు సిద్ధమయ్యారని వారి భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడటం తగదని అన్నారు. డీఎస్సీ నియామక ప్రక్రియపై అభ్యర్థుల్లో ఉన్న అనుమానాలను ప్రభుత్వం వెంటనే నివృత్తి చేయాలని అవకతవకలపై ఆరోపణలు ఉన్న చోట సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల్లో రాజకీయ జోక్యానికి ఎలాంటి అవకాశం లేకుండా అర్హత ప్రతిభ, మెరిట్ ఆధారంగానే నియామకాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఉద్యోగం ఎవరి సిఫారసుతోనో రాజకీయ పలుకుబడితోనో రావాల్సిన అవసరం లేదని, కష్టపడి చదివి అర్హత సాధించిన అభ్యర్థులకే ఉద్యోగాలు దక్కాలని అన్నారు. డీఎస్సీ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అభ్యర్థుల ఆందోళనలను పరిష్కరించి నియామక ప్రక్రియలో పూర్తి పారదర్శకత తీసుకురావాలని కోరారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయలేని పరిస్థితి ఉంటే విద్యాశాఖ మంత్రిగా కొనసాగడంపై నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని విమర్శించారు. శాంతిభద్రతల విషయంలోనూ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళలకు పూర్తి భద్రత కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం మహిళల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నేరాలను అరికట్టి మహిళలుజూ నిర్భయంగా తిరిగే పరిస్థితులు కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజలు ఒక్కొక్కటిగా గుర్తు చేస్తున్నారని ప్రభుత్వం తన వైఫల్యాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మహిళలు విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యోగులు పేద మధ్యతరగతి వర్గాల సమస్యలను పరిష్కరించకుండా కేవలం ప్రకటనలకే పరిమితం కావడం సరికాదని అన్నారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు అర్హత ఉన్న ప్రతి అభ్యర్థికి ఉద్యోగం దక్కేలా నియామక ప్రక్రియ పారదర్శకంగా జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఉద్యోగాల విషయంలో మాటలు కాకుండా నియామక పత్రాలు ఇవ్వాలని అర్హత ఉన్న అభ్యర్థులకే ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. చివరి రోజు దీక్షల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి యువత అధ్యక్షుడు నాగా సుబ్రహ్మణ్యం రెడ్డి ఎండీ ముజీబుల్లా షేక్ షారూక్ తోడేటి మణి దాడి శ్రీనివాసులు నాయుడు బొద్దు గిరిబాబ పట్టణ మైనారిటీ అధ్యక్షుడు మీరా మొహిద్దీన్ గిరిబాబు షహిద్దీన్ చిల్లూరు రాకేష్ మదన్ పాలేటి వెంగళరెడ్డి శ్రీనివాసులరెడ్డి దొరస్వామి బొలిగర్ల వెంకటేశ్వర్లు బొర్రా విష్ణువర్ధన్ రెడ్డి ఓబుల్ రెడ్డి హరి గీతాల శీవారెడ్డి బొగ్యేం శ్రీకాంత్ సడ్డా భరత్ రెడ్డి ఇర్ఫాన్ మౌలాలి రాకేష్ దేవా ఆది సూరి వెంకట్ మురళీ ప్రసాద్ నాగరాజు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు కల్పనారెడ్డి పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు ఆంద్రా సుబ్బారెడ్డి తోడేటి సుబ్రహ్మణ్యం వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకట్ రెడ్డి నారాయణరెడ్డి రఘురామి రెడ్డి పెంచలరెడ్డి వెంకటేశ్వర్లు నందవరం ప్రతాప్ బ్రహ్మనాయుడు గడ్డం దిలీప్ రమేష్ రెడ్డి సురేష్ రెడ్డి పద్మారెడ్డి ప్రసాద్ పులిమి రమేష్ రెడ్డి హజరత్ సతీష్ మస్తాన్వలీ ఖాజామస్తాన్ శ్రీనివాసులరెడ్డి రఫీ హరి ప్రసాద్ కృష్ణారెడ్డి భారీ సంఖ్యలో యువత విద్యార్థి విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపురం లో 10రోజుల్లోనే ముగిసిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

**వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రోత్సాహంతో.. నాదెండ్ల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో.. 10 రోజుల్లోనే "ఇంటింటికీ తెలుగుదేశం" పూర్తి - ముప్పిడి నాగేశ్వరరెడ్డి అభినందనలు శ్రీరాంపురంలో 591 ఇళ్లకు చేరిన కూటమి ప్రభుత్వ అభివృద్ధి-సంక్షేమ విజయాలు**



**రెడ్డిగూడెం ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురం గ్రామంలో "ఇంటింటికీ--తెలుగుదేశం అభివృద్ధి సంక్షేమం" కార్యక్రమాన్ని కేవలం 10 రోజుల్లోనే విజయవంతంగా పూర్తి చేశారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రోత్సాహంతో, గ్రామ పెద్ద నాదెండ్ల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సమర్థవంతంగా సాగింది. జూలై 27న ప్రారంభించి ఆగస్టు 5న ముగించిన ఈ కార్యక్రమంలో 3, 4వ బూత్‌ల పరిధిలోని 591 ఇళ్లకు పార్టీ నాయకులు, ఖూా సభ్యులు, ఝూ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన పాంప్లెట్లను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయడంలో నాదెండ్ల చెన్నకేశవరావు చొరవ, నాయకత్వం, సమన్వయం కీలకంగా నిలిచాయి. ప్రతి ఇంటికీ కార్యక్రమం చేరేలా పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. కేవలం పది రోజుల్లో 591 ఇళ్లను చేరుకోవడం అభినందనీయమని పేర్కొంటూ ముప్పిడి నాగేశ్వరరెడ్డి, నాదెండ్ల చెన్నకేశవరావుతో పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులు, ఖూా, ఝూ సభ్యులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల ఇంటి వద్దకు ప్రభుత్వ అభివృద్ధి--సంక్షేమ విజయాలను తీసుకెళ్లిన ఈ కార్యక్రమం శ్రీరామ్ పురం లో మంచి స్పందనను పొందింది.

## రెడ్డిగూడెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.

**ఎన్టీఆర్ జిల్లా, తెలుగు యువత ఉపాధ్యక్షులు, పైడిమర్ల. కిరణ్ కుమార్ రెడ్డి, రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జానల పాటి . వేణుగోపాల రెడ్డి చేతుల మీదుగా పంపిణీ.**



**రెడ్డిగూడెం ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జానపాటి. వేణుగోపాల్ రెడ్డి స్వగృహం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి , లెటర్ ఆఫ్ క్రెడిట్ ) ద్వారా మంజూరైన చెక్కులు చిలుకూరి. బోసి రెడ్డి (రూ!!77,992), ఒగ్గు. లక్ష్మారెడ్డి (రూ!85,094) మల్లాది. యేసు (21,084) లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాకిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు దూరం కాకుండా ప్రతి అర్హత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో. పార్టీ నాయకులు, లబ్ధిదారులు, కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబుకి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## 20 లక్షలతో త్రాగునీరు పైపులైను

**పైప్ లైన్ పనులు పర్యవేక్షించిన వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్**



**ఇబ్రహీంపట్నం,08(వార్తా ప్రభ ప్రతినిధి):** పుట్లమ్మగట్టు తాగునీటి సమస్యకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశా లతో శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. అప్పటి టీడీపీ ప్రభుత్వంలో స్థలాలు పొంది 8 సంవత్సరాలగా సరైన మౌలిక సదుపాయాలు లేక, ముఖ్యంగా త్రాగు నీరు సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్ లకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో 20 లక్షల నిధులను వెచ్చించి ఏర్పాటు చేస్తున్న త్రాగునీరు పైపులైను పనులు ప్రారంభించారు. వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్ శనివారం పైపు లైను పనులను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ స్థాయి శిక్షణ కి ఎంపికైన టీచర్ శెట్టిపోగు రాము.....




**పెనుగంచిప్రోలు, ఆగస్టు 8( వార్త ప్రభ )** దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ స్థాయి శిక్షణ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు పాఠశాల కి చెందిన శెట్టిపోగు రాము ఎంపికయ్యారు. ప్రతి రాష్ట్రం నుండి 20 మంది ఎంపిక లో ఎన్టీఆర్ జిల్లా నుండి శెట్టిపోగు రాము ఎంపిక కావడం పట్ల విద్యా శాఖ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్ సి ఇ ఆర్ టి పాఠ్య ప్రణాళిక టెక్స్ట్ బుక్స్ రివ్యూ కి ఆగస్టు 10 నుండి 14 వరకు రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ నెల్లూరు లో జరిగే కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం లో పాల్గొంటారని విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. పెనుగంచిప్రోలు మండలం నుండి శెట్టిపోగు రాము ఎంపిక కావడం పట్ల మండల విద్యా శాఖ అధికారులు వెంకయ్య, రవీందర్ లు అభినందనలు తెలిపారు, మండల ఉపాధ్యాయులు, యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మ వారికి ఆషాడ మాసం సారె సమర్పించిన పోలీస్ సిబ్బంది



**పెనుగంచిప్రోలు - ఆగస్టు 8( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారికి శనివారం జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో ఉన్న పోలీస్ సిబ్బంది కుటుంబాలు వారు పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ వద్ద నుండి మేళ్ళతాళాలు మంగళ్ళ వాద్యాల తో అమ్మ వారి ఆలయం వరకు ప్రదర్శన గా వచ్చి అమ్మ వారికి ఆషాడ మాసం సారె ను అందజేశారు. ఆలయ నూతన చైర్మన్ గా నియమితు లు అయిన చుంచు రమేష్ బాబు ఆలయ ప్రధాన పూజారి మర్రే బోయిన గోపి బాబు ఆలయ ఏ ఈ ఓ. జంగం శ్రీనివాసరరావు ఆలయ సూపర్ డెంట్ సత్యనారాయణ ఎన్స్పెక్టర్ బత్తుల కృష్ణ మోహన్ స్వాగతం పలికారు అనంతరం అమ్మ వారికి డి సి పి. ఏ సి పి. సి ఐ. సర్కిల్ పరిధి లోని ఎస్ ఐ లు పోలీస్ సిబ్బంది అమ్మ వారికి వేద పండితులు మంత్రోశా లు తో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారికి సారె సమర్పించారు...

## జీజీహెచ్ వద్ద భారీ అన్నదానం



**కాకినాడ, ఆగస్టు 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక బాలాజీచెరువు సెంటర్ సమీపంలోని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి గేటువద్ద భారీ ఎత్తున అన్నదానకార్యక్రమం జరిగింది. సమాచారహక్కు ప్రచార సాధన సమితి పెదపూడి మండల కన్వీనర్ ఇంటి నాగేశ్వరరావు తన తల్లిపేరుమీద శివాలయం నిర్మాణానికి 12 సెంట్లు భూమిని దానంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి నాగరత్నం పేరుతో గోకివాడ గ్రామ శివాలయానికి భూదానం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని భారీ అన్నదాన కార్యక్రమం తలపెట్టినట్టు తెలిపారు. కుటుంబసభ్యుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 1000మందిపైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కార్యకర్తలు నిమ్మన సత్యానందం, ఉబా కృష్ణ, దేగల సూర్యప్రకాష్, బండే జాన్, ఎన్. పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నప్రసాదం.. సేవలో మన తిరుపతి ప్రెస్ క్లబ్



**తిరుపతి, ఆగస్టు 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సేవాభావంతో సమాజానికి అండగా నిలుస్తూ మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం తిరుపతి టీ.కె. స్ట్రీట్ సమీపంలోని కొత్త వీధి వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గోడ్డిండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా భక్తులకు సేవ చేయడంతో పాటు సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వారానికి తపసి జైపాల్ రెడ్డి, వరలక్ష్మి కుటుంబ సభ్యులు అన్నదాతలుగా వ్యవహరించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. దాతలను ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రొఫెసర్ కందమూరు శేషయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఫౌండర్ తపసి మురళి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పొన్నా రవికుమార్, సభ్యులు మధుసూదన్ రెడ్డి, నాగబాల, ధనుంజయ యాదవ్, సాయికుమార్, అనిల్ కుమార్, రెడ్డమ్మ గొడ్డిండ్ల, ఆలయ ధర్మకర్త వినోద్ రాయల్, కీర్తి, అర్చన, భారతి తదితరులు పాల్గొన్నారు. "సేవే లక్ష్యం--సమాజమే స్ఫూర్తి" అనే నినాదంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఇదే వార్తకు కావాలంటే ఇంకా 5 సంచలనాత్మక హెడ్డింగులు కూడా ఇవ్వగలను.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట..

- ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు కార్యక్రమంలో సమోదైన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి
- ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలి
- క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి ప్రజలకు సత్వర న్యాయం అందించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ





**పెనుగంచిప్రోలు,ఆగస్టు 8 ( వార్త ప్రభ )** ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు. ప్రజా సమస్యలను కేవలం అర్జీల పరిష్కారంగా కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు కార్యక్రమంలో భాగంగా పెనుగంచిప్రోలులోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు, అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రతి నెలా ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసి నాలుగు సార్లు ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలులో ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు,కార్యక్రమాన్ని మొదటివారం విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీపై పకడ్బందీగా, పూర్తి స్థాయి విచారణ జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ వారం నిర్వహించిన ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 160 అర్జీలు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వీటిలో ప్రధానంగా రెవెన్యూ భూ సంబంధిత సమస్యలు, పంచాయతీరాజ్‌కు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించినట్లు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్జీలో పేర్కొన్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత వ్యక్తులతో మాట్లాడి, వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న అనంతరం నిబంధనల మేరకు ప్రజలకు అనుకూలంగా సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి అర్జీకి పరిష్కారం చూపడమే కాకుండా, భవిష్యత్తులో అదే సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించడంపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, రెవెన్యూ, భూ సమస్యలు, పంచాయతీరాజ్ తదితర అంశాలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి సత్వర పరిష్కారం అందించడమే 'ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు, కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో గడ్డిపాటి అనిల్ కుమార్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, తహసీల్దార్ బి.కళ్యాణి, ఎంపిడిఓ. జి. శ్రీను మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, చింతల సితా రామయ్య, సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ, మాజీ ఎంపిపి వేగినేటి గోపాల కృష్ణ మూర్తి, మాజీ జెడ్ పి టీ సి గజ్జి కృష్ణ మూర్తి, మాజీ సర్పంచ్ జిల్లాపల్లి సుదీర్ బాబు, బి సి నాయకులు కొలిపాక బ్రాహ్మం, జనసేన నాయకులు తునికి పాటి శివా, దొడ్ల వినయ్, యలమదలనరసింహారావు బి జె పి నాయకులు, ప్రజలు తదితర అధికారులు పాల్గొన్నారు..

## పంతులమ్మ ప్రబోధం



అమూల్యమైనది సమయము
ఖరీదైనది జీవితము
చేయకు ఎప్పుడు వ్యర్థము
మహిలో ముఖ్యం
కుటుంబము
బహు శ్రేష్టము క్షమాగుణము
తరిమికొట్టును విరోధము
కల్గియుంటే అద్భుతము
నిలబడుతుంది బంధము
ఉండాలి మానవత్వము
తరమాలి దానవత్వము
దైనందిన జీవితంలో
ఎంతో ముఖ్యం దైవము
చేయాలోయ్!సాహసము
పాడాలోయ్!జయ గీతము
ప్రేమపూలు రువ్వుతూ!
బ్రతకాలోయ్! నవ్వుతూ!

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# ప్రపంచ సింహాల దినోత్సవం




ధైర్యానికి,పౌరుషానికి,పోరాట పటిమకు మారుపేరుగా సింహాన్ని చెప్పటం పరిపాటి.సింహాన్ని జంగిల్ కింగ్అంటారు. అందుకే చత్రపతి శివాజీని సింహం తో పోలుస్తారు. స్వాతంత్ర్య పోరాటంలో టంగుటూరి ప్రకాశం పంతులు గారు చూపిన చొరవ కి గాను ఆంధ్ర కేసరి గా కీర్తించడం జరిగింది. ప్రస్తుత కాలంలో నగరీకరణ నేపధ్యంలో సింహాలు సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుంది. ఈ క్రమంలోనే సింహాలు సంరక్షకు ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రజలలో అవగాహన కల్పించడానికై ఆగస్టు 10వ తేదీన ప్రపంచ సింహాల దినోత్సవం ని ఏర్పాటు చేశారు. సింహాలు అటవీ ప్రాంతంలోని మైదానాల్లో నివసిస్తాయి.ఇవి కౄర కవి ఈ కవిత్వంలో శివాజిని సింహంతో పోల్చాడు. కేసరి, గజరిపువు, జడలమెకం, పశు రాజం, బాహుబలం, మృగం, మృగపతి, మృగరాజు, మృగరిపువు, మృగేంద్రుడు, మెకములరేడు, రక్తజిహ్వం, సారంగం, సింగం అనికూడా పిలుస్తారు. సింహాలు 5 నుంచి 10 వరకు గుంపుగా ఉంటాయి. వీటిని ఫ్రైడ్స్ అంటారు. పొడవు 5 నుంచి 8 అడుగులు, బరువు 150 నుంచి 250 కిలోల వరకు ఉంటుంది. ఇవి ఎక్కువగా రాత్రిపూట వేటాడుతుంటాయి. ఆడసింహాలే ఎక్కువగా వేటాడుతుంటాయి. మగ సింహం జూలును కలిగి ఉంటుంది. మగ సింహం గర్జన 8 కిలోమీటర్ల దూరం వరకు వినబడుతుంది. ఇవి రోజుకు 20 గంటలు విశ్రాంతి తీసుకుంటాయి.భారతీయ సింహాన్ని పెర్షియన్ సింహం అని కూడా పిలుస్తారు.ఆసియాటిక్ సింహం పాంథెరా లియో లియో జాతికి చెందినది. ఇవి ప్రస్తుతం భారతదేశంలో మాత్రమే జీవించి ఉన్నాయి. 20వ శతాబ్దం ప్రారంభం నుండి, దీని పరిధి గిర్ నేషనల్ పార్క్, గుజరాత్ రాష్ట్రంలోని పరిసర ప్రాంతాలకు పరిమితం చేయబడింది. చారిత్రాత్మకంగా, వీటి ఉనికి మధ్యప్రాచ్యం నుండి ఉత్తర భారతదేశం వరకు ఉండేది. భారతీయ సింహాన్ని పెర్షియన్ సింహం అని కూడా పిలుస్తారు. ఆసియాటిక్ సింహం మొదటి శాస్త్రీయ వివరణను 1826లో ఆస్ట్రియన్ జంతుశాస్త్రజ్ఞుడు జోహన్ ఎన్. మేయర్ ప్రచురించారు. దీనికి ఫెలిస్ లియో పెర్సికస్ అని పేరు పెట్టారు. ది ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (×ఖజచీ) రెడ్ లిస్ట్‌లో, ఇది తక్కువ జనాభా పరిమాణం, ఆక్యుపెన్సీ ప్రాంతం కారణంగా అంతరించిపోతున్న దాని పూర్వపు శాస్త్రీయ నామమైన పాంథెర లియో పెర్సికా క్రింద జాబితా చేయబడింది.19వ శతాబ్దం వరకు, ఇది సౌదీ అరేబియా, తూర్పు టర్కీ, ఇరాన్, మెసొపొటేమియా, పాకిస్తాన్, సింధు నదికి తూర్పు నుండి బెంగాల్, మధ్య భారతదేశంలోని నర్మదా నది వరకు విస్తరించి ఉండేది. వీటి జనాభా క్రమంగా 2010 నుండి పెరిగింది.2015 మేలో, 14వ ఆసియా సింహాల గణన సుమారు 20,000 కి.మీ2 (7,700 చ. మై.); సింహం జనాభా 523గా అంచనా వేయబడింది. ఇందులో 109 మగవి, 201 ఆడవి కాగా 213 పిల్లలు ఉన్నాయి. 2017 ఆగస్టులో, సర్వేయర్లు 650 అడవి సింహాలను లెక్కించారు.2020 జూన్లో, గిర్ అటవీ ప్రాంతంలో 674 ఆసియాటిక్ సింహాలు ఉన్నట్లు అంచనా వేయబడింది, ఇది 2015 జనాభా లెక్కల సంఖ్య కంటే 29% పెరిగింది. భవిష్యత్తులో సింహాలను సంరక్షించే బాధ్యత అందరిపైనా ఉంది.

**-కొల్లాబత్తుల సూర్య కుమార్.**

# చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతా : కంది శ్రీరాములు

- బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా చేనేత సెల్ కన్వీనర్‌గా నియామకం
- రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, ఎంపీ ఈటల రాజేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు



**హైదరాబాద్, ఆగస్టు 8, (వార్తాప్రభ) :** వనస్థలిపురంలోని కర్నాటి గార్డెన్స్‌లో నిర్వహించిన చేనేత దినోత్సవ సభ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా చేనేత సెల్ కన్వీనర్‌గా కంది శ్రీరాములు నియమితులయ్యారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఆదేశాల మేరకు, రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ కర్నాటి ధనంజయ తనను ఈ పదవిలో నియమించినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు, నూతనంగా నియమితులైన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డికి కంది శ్రీరాములు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంది శ్రీరాములు మాట్లాడారు. పార్టీ అప్పగించిన బాధ్యతను ఎంతో గౌరవంగా స్వీకరిస్తున్నానని, నాయకత్వం ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. భారతీయ సంస్కృతి, పురాతన సంప్రదాయాలకు చేనేత రంగం ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు. రాత్రింబవళ్లు శ్రమించి వస్త్రాలను తయారు చేస్తున్న చేనేత కార్మికులు ఎన్నో ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంతో పాటు వారి హక్కులు, ఉపాధి అభివృద్ధి కోసం నిరంతరం పోరాడతానని ప్రకటించారు. మేడ్చల్ అర్బన్ జిల్లా పరిధిలోని ప్రతి మండలంలో చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ప్రజలు చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసేలా ప్రచారం నిర్వహించి, కార్మికులకు సరైన మార్కెట్ సౌకర్యాలు, గిట్టుబాటు ధరలు లభించేలా చూస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన చేనేత కుటుంబానికి అందేలా అవగాహన కల్పిస్తామని తెలిపారు. "చేనేతను కాపాడుదాం – చేనేత కార్మికులను ఆదుకుందాం, చేనేత వస్త్రాలను ప్రోత్సహిద్దాం – స్వదేశీని బలోపేతం చేద్దాం" అనే నినాదంతో సమిష్టిగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, చేనేత రంగ ప్రముఖులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్**

కూకట్ పల్లి, ఆగస్ట్ 8(వార్తాప్రభ)



: శేరిలింగంపల్లినియోజకవర్గంలోని ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన అమ్మవారి దేవాలయాల కమిటీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి బోనాల పండుగకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రికను జిల్లా గణేష్‌కు అందజేసి, బోనాల పండుగ సందర్భంగా నిర్వహించే అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాల పండుగకు సంబంధించిన పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు ఆహ్వానం అందుకున్న అనంతరం జిల్లా గణేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే గొప్ప పండుగ బోనాల పండుగ అని అన్నారు. ఆషాఢ మాసం చివరి ఆదివారం సందర్భంగా హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని అనేక ప్రాంతాల్లో బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. అమ్మవారి పూజా కార్యక్రమాలకు తనను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందని జిల్లా గణేష్ పేర్కొన్నారు. బోనాల పండుగ సందర్భంగా ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబంలో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అలాగే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో సంప్రదాయ బద్ధంగా, పరస్పర సోదరభావంతో జరుపుకోవాలని ఆయన కోరారు. పండుగ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో యువత, మహిళలు, వృద్ధులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

# భాగ్యరథి డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు

- అమ్మవారి వేషధారణలో అలరించిన విద్యార్థినులు
- సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత- కళాశాల డైరెక్టర్ నల్ల జయశంకర్ గౌడ్





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 8, (వార్తాప్రభ) :** భాగ్యరథి డిగ్రీ కళాశాలలో బోనాల పండుగ ఉత్సవాలను అత్యంత వైభవంగా, కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు తెలంగాణ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి వేషధారణలో, సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో విచ్చేసి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. బోనాల పండుగ విశిష్టతను, సాంస్కృతిక ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు చేసిన వివిధ రూపకాలు, నృత్య ప్రదర్శనలు చూపర్లను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు కళాశాల డైరెక్టర్ నల్ల జయశంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల ప్రతిభను, ప్రదర్శనలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన తెలంగాణ పురాతన సంస్కృతి, సంప్రదాయాలను, కట్టుబొట్టును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. బోనాల పండుగ సమాజంలో భక్తిభావాన్ని, ఐక్యతను, క్రమశిక్షణను మరియు మానవీయ విలువలను పెంపొందిస్తుందని తెలిపారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, మన సాంస్కృతిక మూలాలను గౌరవిస్తూ, సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందడుగు వేయాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో అందరూ కలిసి బోనాల ఉత్సవాలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేడుకల నిర్వహణను విజయవంతం చేయడానికి సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరియు సిబ్బందికి కళాశాల యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.

# ఆధ్యాత్మిక వాతావరణంలో అన్నదానం - అన్నమ స్వరార్చన

**- 80 మందికి పైగా నృత్య కళాకారులు శ్రీ స్వరసిద్ధి వెంకటేశ్వర స్వామి కి నృత్య కైంకర్యం**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 8 (వార్తాప్రభ):** అన్నమయ్యపురంలో పద్మశ్రీ డా.శోభారాజు ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదానం--అన్నమ స్వరార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం రాజేష్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 80 మందికి పైగా నృత్య కళాకారులు శ్రీ స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామివారికి నృత్య కైంకర్యం సమర్పించారు.తొలుత శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం, శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామావళి, శ్రీ అన్నమయ్య అష్టోత్తరం, గురు స్తుతితో కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రారంభించారు.అనంతరం రాజేష్ డాన్స్ అకాడమీ శిష్యులు గణపతి తాళం, వినరో భాగ్యము, తొండర నిత్యకాని, పుష్పాంజలి, అదివో అల్లదివో, వేంకటాచల నిలయం, బ్రహ్మమొక్కటే, నారాయణతే, రామాయణ శబ్దం, గరుడ గమన, నమశ్శివాయతే తదితర అన్నమయ్య సంకీర్తనలను నృత్యరూపకాలుగా ప్రదర్శించారు.లయ, తాళం,భావాభినయ సమన్వయంతో సాగిన ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అన్నమయ్య సంకీర్తనల్లోని భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక సందేశాన్ని కళాకారులు హస్తముద్రలు,నృత్య కదలికలు,అభినయంతో అద్భుతంగా ఆవిష్కరించారు. 80 మందికి పైగా కళాకారులు సమిష్టిగా అందించిన నృత్య కైంకర్యంతో అన్నమయ్యపురంలో భక్తిరసం వెల్లివిరిసింది.అనంతరం సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా.నందకుమార్‌తో కలిసి అన్నమాచార్య భావనా వాహిని తరపున కళాకారులను శ్రీ స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామివారి జ్ఞాపికతో అభినందించారు.అన్నమయ్య సంకీర్తనలను నృత్యరూపంలో భక్తులకు చేరువ చేస్తున్న రాజేష్ డాన్స్ అకాడమీ గురువులను ప్రశంసించారు.ఈ కార్యక్రమం ముగింపులో శ్రీ స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామివారికి అంగనలీరే మంగళహారతి సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణతో కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ముగించారు.

# రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు అన్నదమ్ముల ఎంపిక...



**పెనుగంచిప్రోలు :ఆగస్టు 8( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు తూర్పు బజార్ దళిత వాడ కు చెందిన పరగటి సతీష్ కుమార్, పరగటి విజయ్ కుమార్లు రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపి క జగ్గయ్యపేట పేటలో మండల స్థాయిలో నిర్వహిం చిన పోటీల్లో సతీష్ కుమార్, విజయ్ కుమార్లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 5న విజయవాడలోని ఏపీ ఎస్ఆర్ఎం హైస్కూల్లో జరిగిన జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో సతీష్ కుమార్ ప్రథమ స్థానాన్ని, విజయకుమార్ ద్వితీయ స్థానాన్ని సంపాదించారు. త్వరలో తిరుపతిలో జరుగ నున్న రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. ఇదిలా ఉండగా సతీష్ కుమార్, విజయ కుమార్లు సొంత అన్నదమ్ములు కావడం విశేషం..


# పోలీస్ శాఖలో అన్ని పోస్టులను భర్తీ చేయండి

**ఈ బి సీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి**



**హైదరాబాద్ : ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు గరిష్ఠ వయోపరిమితిని 36 సంవత్సరాలకు పెంచి, ప్రత్యేకంగా నాలుగు సంవత్సరాల వయో సడలింపు కల్పించాలనిఈ బీ సీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి కోరారు.తెలంగాణ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు గరిష్ఠ వయోపరిమితిని 39 సంవత్సరాలకు పెంచి, నాలుగు సంవత్సరాల ప్రత్యేక వయో సడలింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే ప్రకటించిన ఖాళీ పోస్టులకు అదనంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ఖాళీ పోస్టులను కూడా చేర్చాలని కోరారు. అలాగే తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పోలీస్ శాఖలో ప్రస్తుతం ఉన్న ఖాళీలను సమగ్రంగా గుర్తించి, వాటికి నియామకాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పోలీస్ ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న అభ్యర్థులకు వయోపరిమితి కారణంగా ఉద్యోగ అవకాశాలు కోల్పోకుండా ప్రభుత్వం ప్రత్యేక న్యాయం చేయాలని కోరారు. ముఖ్యంగా వయో సడలింపు కల్పించి, పోలీస్ నియామక ప్రక్రియలో వారికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం ద్వారా ఒకవైపు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, మరోవైపు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన పోలీస్ సిబ్బంది కొరత తగ్గుతుందని పేర్కొన్నారు.అలాగే రాబోయే సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన పోలీస్ సిబ్బందిని ముందుగానే నియమించడం ద్వారా పోలీస్ శాఖను మరింత బలోపేతం చేయవచ్చని వివరించారు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తు, వారి సంవత్సరాల నిరీక్షణను దృష్టిలో ఉంచుకుని, పై విజ్ఞప్తులను సానుభూతితో, మానవతా దృక్పథంతో, అత్యవసర ప్రాధాన్యతతో పరిశీలించాలని కోరారు. అర్హత ఉన్న అభ్యర్థులకు వయో సడలింపు, అదనపు ఖాళీల భర్తీ, పోలీస్ నియామకాల్లో అవకాశం కల్పిస్తూ తగిన ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన కోరారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి -ఎల్ వో సి అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,ఆగస్టు 8 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డికాలనీకి చెందిన జయలక్ష్మికి అత్యవసర వైద్య చికిత్స కోసం మంజూరైన రూ.4 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పత్రాన్ని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు వైద్య ఖర్చుల కోసం ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. వైద్య చికిత్సకు సహకరించిన గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి ప్రగడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల్లో మార్పు రావాలి.. బీజేపీని గద్దె దించాలి !

**ప్రజలు జీవితాలలో మార్పు కావాలంటే..పాలకుల ఆలోచనలు మారాలి**

**నగర సమగ్రాభివృదికి ప్రభుత్వం 50 వేల కోట్లు కేటాయించాలి**

**విజయవాడ, ఆగస్టు 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశ రాజకీయాల్లో మార్పు రావడం ద్వారా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి గద్దె దించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపులో భాగంగా "బద్లావ్ జరూరీ హై-మార్పు కావాలి" పేరుతో దేశవ్యాప్తముగా ప్రఆగస్టు 6 వ తేదీ నుండి ప్రచార యాత్రలకు నిర్వహిస్తుండగా ఇందులో భాగంగా మూడవ రోజైన ఈ రోజు సాయంత్రం ప్రచార పాదయాత్ర సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు సంగుల పేరయ్య అధ్యక్షతన ప్రారంభమైన స్థానిక క్రిష్ణలంక చలసాని నగర్ నుంచి ప్రారంభమైన ప్రచార పాదయాత్ర కృష్ణలంక స్వర్గపురి రోడ్డు వరకు సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో మార్పు రావాలి.. ప్రజాస్వామిక విధానాలు అమలు చేయడంలో మార్పు రావాలని అన్నారు. దేశపాలకులు దేశంలో పేరుకుపోయిన నిరుద్యోగ సమస్య, మతోన్మాదం, రాజ్యాంగ పరిరక్షణ మరియు ఎన్నికల విధానంలో మార్పురావాలని అని ఆకాక్షించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చి మనువాద సిద్ధాంతాలతో లౌకిక విధానానికి వ్యతిరేకంగా రాజ్యాంగాని రూపొందించి అమలు చేయాలని చేస్తున్న ప్రయత్నాలను భారత




కమ్యూనిస్టు పార్టీగా చూస్తూ ఉరుకోముఅని దేశ వ్యాప్తంగా ఈ ప్రయత్నాలను అడ్డుకొనేందుకు గాను ఈ ప్రజా చైతన్య పాదయాత్రలు ద్వారా ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి రానున్న సెప్టెంబర్ 1 వ తేదీన దేశ రాజధాని ఢిల్లీ రాంలీలా మైదానంలో జరగన్నున మహా ధర్నా ద్వారా బహిరంగ భవిష్యత్ ఆందోళనపై స్పష్టమైన ప్రకటన చేయడం జరుగుతుంది అని అన్నారు. బీజెపి ప్రభుత్వం గత 12 ఏళు గా అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వ నిరంకుశ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలని పిలుపునిచ్చారు. దేశంలో సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, బ్లాక్ మార్కెటింగ్ వ్యవస్థ విజృంభించి ప్రజలను దోచుకుంటోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని, ప్రశ్నించే ప్రతి గొంతుకను జైళ్లలో నిర్బంధిస్తున్నారని మండిపడ్డారు. కులాలు, మతాలు, జాతుల మధ్య తగువులు పెట్టి దేశాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యా వ్యవస్థలో అనేక లోపాలు జరుగుతున్నాయని, పేపర్ లీకేజీలు పెరిగిపోయాయని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోవైపు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని మోదీ చేతులెత్తారని, ఆయన ప్రభుత్వం అనుసరిస్తున్న విధ్వంసకర విధానాల వల్ల 5లక్షల చిన్న, పెద్ద పరిశ్రమలు మూతపడ్డాయని లక్షాది మంది రోడ్డుపాలయ్యారని ఆందోళన వ్యక్తంచేశారు. నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని, గిట్టుబాటు ధరలు లేక రైతులు అల్లాడుతున్నారని చెప్పారు. తాము పండించిన పంటలకు కనీస ధరలు లభించక సగటున రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్రానికి భజన చేయడంల మునిగిపోయిందని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన పక్కన పెట్టి ప్రతిపక్షలపై కక్ష సాధించటమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకుండా కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాలను అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందువల్ల ఈ ప్రభుత్వ, పరిపాలన విధానాల్లో మార్పు రావాలని ప్రజల్లోకి వెళుతున్నామని వివరించారు. ప్రజలు కూడా ఆలోచించి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే పాదయాత్రల్లో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయడం ద్వారా పాలకులపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు దోహదపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ నగర అభివృద్ధి జరిగింది అంటే అంది కేవలం కమ్యూనిస్టుల పాలనా కాలంలోనే అని అన్నారు. కొండా ప్రాంతాలలో ఇళ్ల పట్టాలు వచ్చినవి అన్నా, నాఫేరా ప్రజలకు మౌలిక వసతుల కల్పనవంటి అనేక అంశాలపై కమ్యూనిస్టులు ఆనాడు దీర్ఘకాలిక ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చేసిన అభివృద్ధి తప్ప మరొకరి పాత్ర ఏమి లేదని అన్నారు. నేడు నగరంలో ప్రజలకు ఇళ్లపట్టాలుగాని, రోడ్లు, మెట్లు,మంచి నీటి వసతి, డ్రైనేజి వ్యవస్థ వంటి అనేక మౌలిక వసతుల కల్పనకు కమ్యూనిస్టుల కృషి ఎంతో ఉన్నది అనడంలో ఎటువంటి సందేహం లేదు. కానీ నేడు ఉన్న ప్రజా ప్రతినిధులు ఎన్నికల సమయంలో తప్ప ఇంకా ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉన్నాడని పరిస్థితి చూస్తున్నామని. ఇటువంటి పరిస్థితిలో రానున్న నగర పాలక సంస్థల ఎన్నికలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటు పడే కమ్యూనిస్టులను ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# గుడివాడలో 'ఇంటింటికి టీడీపీ'.. ప్రజలతో మమేకమవుతున్న ఎమ్మెల్యే రాము

● 19వ వార్డులో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే.. ఇళ్ల వద్దకే వచ్చి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే తీరుపై స్థానికుల హర్షం..



**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇస్తూ.. 'ఇంటింటికి టీడీపీ' కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మమేకమయ్యారు. శనివారం 19వ వార్డులో ఎమ్మెల్యే రాము కూటమి శ్రేణులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. తొలుత ఐఎంఏ హాల్ రోడ్డు లోని వ్యాపార దుకాణాలను సందర్శించిన ఎమ్మెల్యే రాము వ్యాపారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలాజీ థియేటర్, పరిసర ప్రాంతాల్లోని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ నిర్వాహకులు, మోటార్ మెకానిక్ గ్యారేజీల యజమానులు, కార్మికులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తరువాత సత్యనారాయణపురం పరిసర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే రాము.. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ క్రమంలో కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన రాము.. వార్డులో నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయని, పనులు పూర్తయిన వెంటనే తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, పట్టణ టీడీపీ అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, జనసేన నాయకులు సాయన రాజేష్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, మజ్జాడ నాగరాజు, పోలాసి ఉమా, షణ్ముఖ రెడ్డి, కంచనపల్లి సుబ్రమణ్యం, యార్లగడ్డ సుధారాణి, లింగం ప్రసాద్, అడుసుమిల్లి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ సత్యసాయి, కడియాల గణేష్, వంగపండు ఆదినారాయణ, నేరుసు కాశీ, ముళ్ళపూడి రమేష్ చౌదరి, మున్వర్, మౌలాలి, దేవరపల్లి కోటి, లోయ విజయ్, జీ. ఆనంద్, ఇమాన్యుయల్, 19వ వార్డు నాయకులు వల్లభనేని రత్నా బాబు, అట్లూరి కృష్ణ ప్రసాద్, కే. శ్రీనివాస్ వర్మ, పి. నాంచారమ్మ, వేమూరి ప్రతిమ, వి. శ్రీనివాసరావు, పట్టపు రాజు వెంకటేశ్వరరావు, రాజులపాటి రవిప్రసాద్, కే. సూరి బాబు, పలువురు కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పెడన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎంపీ ఎమ్మెల్యే

● రూ.107 కోట్లతో పనులు ప్రారంభం ● ఫలించిన 20 ఏళ్ళ కృషి






**పెడన,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ప్రజల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటున్నామని బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి చెప్పారు. ఎఐఐబి సహకారంతో రూ. 102.80 కోట్ల వ్యయంతో చేపట్టనున్న త్రాగునీటి పథకానికి శంఖుస్థాపన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో కలిసి ఆయన శనివారం నాడు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అమృత్ 2.0 పథకం కింద బలహీన వర్గాల గృహ సముదాయాలకు రూ. 4.28 కోట్ల వ్యయంతో మంచినీటి సరఫరా సదుపాయాల కల్పనకు కూడా శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. పెడన పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో పైడమ్మ చెరువు సుందరీకరణ పనులకు రూ. 0.88 కోట్ల వ్యయంతో శంఖుస్థాపన చేశారు. అనంతరం శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎంపీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎంపీ మాట్లాడుతూ సాగునీటి సమస్య పరిష్కారానికి సీఎం డిప్యూటీ సీఎంలు కృషి చేస్తున్నారన్నారు. హిందువు స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు కోసం కృషి కొనసాగుతుందన్నారు. ఇప్పటికే కోటిన్నర రూపాయల కోసం హడ్కో కు ప్రతిపాదనలు పంపామన్నారు. ఇటీవల జరిగిన హట్కో సమావేశంలో అదనంగా మరో 50 లక్షల కు సరిపడా సౌకర్యాలకోసం వారు కొన్ని సూచనలు చేశారన్నారు. ఇప్పటికే వారు కూడా స్మశాన వాటిక సందర్శించి వెళ్లినట్లుగా ఎంపీ తెలిపారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పెడన పట్టణంలో త్రాగునీటి సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు బలహీన వర్గాల గృహ సముదాయాలకు సు-రక్షితమైన మంచినీటి సదుపాయం అందుబాటులోకి రానుందని తెలిపారు. పెడన పట్టణ ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూపెడన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ 2006వ సంవత్సరం నుంచి ఈ నిధుల కోసం రకరకాలుగా కృషి చేయగా ఇప్పటికి ఫలితం దక్కిందన్నారు. పట్టణ ప్రజలకు ప్రతి ఇంటికి మీరు అందించాలని లక్ష్యం నెరవేరుతుంది అన్నారు. ఈ పథకానికి సంబంధించి జోగి రమేష్ సమయంలో రాళ్లు వేసి వదిలేసిన విషయాన్ని వేణు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గరికపాటి శివ అబ్దుల్ ఖయ్యూమ్ (హన్ను )అర్జా నగేష్ యక్కల శ్యామలయ్య పూలబాబు నల్లమోతు రఘురామ్ పంచకర్ల సురేష్ మట్టా శివ పావని చందన నారాయణరావు వూస వెంకయ్య కూనపరెడ్డి రంగయ్య షఫీ నాయుడు ఊస జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.


# డీఎస్సీపై మూడవ రోజు కొనసాగుతున్న వైఎస్ఆర్ సీపీ నిరాహార దీక్షలు

● నందివాడ గుడ్లవల్లేరు మండలాల నాయకులు పార్టీ శ్రేణులు విద్యార్థి యువజన విభాగాల యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు.. ● డీఎస్సీ అభ్యర్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్..




**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** డీఎస్సీ అభ్యర్థుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. నందివాడ, గుడ్లవల్లేరు మండలాల నాయకులు, పార్టీ శ్రేణులు, విద్యార్థి, యువజన విభాగాల యువకులు ఈ దీక్షల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. యువగళం సమయంలో తిరిగిన వారికి, టీడీపీ జెండా పట్టుకున్న వారికే ఉద్యోగాలు కట్టబెడుతున్నారని ఆరోపించారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎలాంటి మచ్చ లేకుండా లక్షలాది ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. తాము చేపడుతున్న దీక్షలను కొందరు 'Gen' యువత అంటూ విమర్శిస్తున్నారని, యువత అందించిన స్ఫూర్తితోనే ఈ నిరసనలు కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. డీఎస్సీ అభ్యర్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణాధ్యక్షుడు గొర్ల శీను,ఎంవి నారాయణరెడ్డి, పేయ్యల ఆదాము, గద్దె పుష్పరాణి, కందుల దుర్గాభవానీ, బట్టు నాగమల్లేశ్వరి, అడపా పండు, మట్ట జాన్ విక్టర్, గంటా సురేష్, రమణ కుమార్, ఏ కృష్ణమోహన్, ఎస్కే సయ్యద్, గుళ్ళపూడి చంద్రశేఖర్, గంటా శీను, గోళ్ళ రామకృష్ణ, చుండూరు శేఖర్, కందవల్లి రవి, వేంపల అప్పారావు, గుడే రవి, చుండూరి శేఖర్, జెర్సియా, జోషి, తమ్మినేని రోమేశ్వరరావు, చింతాడి నాగూర్, క్రేన్ బాబి, అలీ బేగ్, యార్లగడ్డ మహేష్, కుంచపర్తి సాయి, నిడమోలు పెద్దులు, పోగోలు రాముడు, సాయన దుర్గాప్రసాద్, బలుసు జితేంద్ర, సీరం నాంచారయ్య, మంటాడ చలమయ్య, లింగవరపు నవీన్, చింత నాని, కాకొల్లు ప్రసాద్, కే అంజనేయ ప్రసాద్, రేమల్లి నీలాకాంత్, చంద్రశేఖర్ రెడ్డి, జినిప్పి భాష, అకాపల్లా ఖాన్, ఎండి షఫీ, అస్లాం, ఖాదర్ బెగ్, కుందేటి ఫణి, కర్రె నాని, పూడి సుధాకర్, లింగం సుందరావు, మలిరెడ్డి కృష్ణా రెడ్డి, బోయిన అయ్యప్ప, వెన్న లాజర్, పరిమె అమృత బాబు, తోట నాగరాజు, పామర్తి మురళీ, వెలగలేటి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో భక్తుల కోలాహలం...





**గుడ్లవల్లేరు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తజనం బారులు తీరటంతో ఆలయ ప్రాంగణమంతా రద్దీగా మారింది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సహాయంతో జరిగిందని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించుకున్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

## శ్రీ రాజ్యలక్ష్మి, శ్రీ ఆండాళ్ అమ్మవార్ల అలంకరణ నిమిత్తం వెండి వడ్డాణము బహూకరణ..



**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద జగన్నాధపురం లో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు గల శ్రీ రాజ్యలక్ష్మి మరియు ఆండాళ్ అమ్మవార్ల ఉత్సవమూర్తుల అలంకరణ నిమిత్తం వెండి వడ్డాణము (సుమారుగా 384 (గ్రాములు) వేములపల్లి విష్ణు ప్రసాద్ -సుష్మ దంపతులు మరియు కుటుంబ సభ్యులు ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ లింగం శివరాం ప్రసాద్ (చిట్టిబాబు) మరియు ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షంలో అందజేసి ఉన్నారు. సదరు వెండి వడ్డాణములకు పంచామృతములతో అభిషేకం గావించి శ్రీ అమ్మవార్ల లకు అలంకరణ చేయబడునని ఆలయ అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులు తెలియజేశారు. దాతలను ప్రత్యేకంగా అభినందించి శ్రీ స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి శ్రీ స్వామి వారి శేష వస్త్రం తీర్థప్రసాదములను అందజేసియున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండల సభ్యులు నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు, చందు శ్రీనివాసరావు, జోగి సాంబశివరావు, రాజేశ్వర రావు, హేమ, కృష్ణవేణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరిగా శ్రీ పార్వతి అమ్మవారు.. శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానములో ఆషాడ శోభ..



**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** గౌరీ శంకరపురం లో వేంచేసియున్న శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం నందు ఆషాడ మాసం ముగింపు సందర్భముగా శ్రీ పార్వతి అమ్మవారికి మరియు దేవస్థాన ప్రాంగణం అంతయు వివిధ రకముల పండ్లు కూరగాయలతో అలంకరణ గావించబడి శ్రీ శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు యావన్మంది భక్తజనానికి దర్శన భాగ్యమును కలగజేసియున్నారు. అదేవిధంగా ఉపాలయం అయినటువంటి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఆడి కృత్తికా నక్షత్ర పర్వదినం సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించి హోమాధి కార్యక్రమములు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు, ధర్మకర్తల మండల చైర్మన్ నేరుసు సుభాష్ చంద్రబోస్ లు తెలియజేసారు. అదేవిధంగా సాయంత్రం శ్రీ స్వామివారి దేవస్థానంలో ప్రతినిత్యం లింగాష్టకం నిర్వహించే భక్త బృందం ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాడసారెను కూడా సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు కోడూరి నాగేశ్వరరావు, ఆలయ అర్చక స్వామి లంక గిరి చంద్ర గూడూరు రాజేష్ శర్మ పాల్గొన్నారు.

# సాగునీటి కోసం మూడో రోజుకు చేరిన ఉప్పాల రాము రిలే నిరాహార దీక్ష...



**కృత్తివెన్ను ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** సాగునీటిని విడుదల చేయాలని పెడన నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ఉప్పాల రాము ఆధ్వర్యంలో శనివారం చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకి చేరాయి. ఈ సందర్భంగా ఉప్పాల రాము మాట్లాడుతూ పెడన నియోజకవర్గంలోని వరి పొలాలకు సాగునీరు అందించి ఎండిపోతున్న నారుమడులను రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెడన నియోజకవర్గంలో ఎక్కువ భాగం సముద్ర తీర ప్రాంతం కావడంతో సాగునీరు లేకపోతే భూములు చోడు భారీ ఎందుకు పనికి రాకుండా పోతాయని ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోరి పంటలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. సాగునీరు అందించే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని, ఇప్పుడేదో కంటి తుడుపుగా సాగునీరు అందించి తర్వాత ఆపిన పక్షంలో మళ్లీ దీక్షకు దిగుతానని అన్నారు.సాగునీరు అందించిన పక్షంలో ఆమ-రణ నిరాహార దీక్షకు కూడా ఎనకాడేది లేదని రాము అన్నారు. ముందుగా బంటుమిల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక మరియు పెడన నియోజకవర్గానికి సంబంధించిన వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# నీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం

● తెలంగాణలో రాజీవ్‌గాంధీ ఎత్తిపోతల పథకంతో కృష్ణడెల్టా ఎడారి ● 102 జీవోతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం ● పేదల బియ్యంలో రూ.20 వేల కోట్ల అక్రమాలు ● మోదీకి భజనపరులుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ● విజయ పాలధర పెంపును ఉపసంహరించుకోవాలి ● విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య



**విజయవాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సాగునీరు, త్రాగునీరుకు అవసరమైన నీటి పారుదల ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మండిపడ్డారు. శనివారం దాసరిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ కృష్ణానదిపై సూర్యాపేట వద్ద తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్‌గాంధీ ఎత్తిపోతల పథకం అక్రమమని, ఎటువంటి అనుమతులు లేకుండా ఏపీ వాటా నీటిని దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే కృష్ణాడెల్టా ప్రాంతం వేలాది ఎకరాలకు సాగునీరు, లక్షలాదిమందికి త్రాగునీరు అందక ఎడారిగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు మౌనాన్ని వీడి వివాదస్పదమైన ఈ ప్రాజెక్టుపై రెండు ప్రభుత్వాలు చర్చించుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడి మేరకు 95శాతం పనులు పూర్తి చేసుకున్న రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తిరోగమనంవైపు తీసుకెళ్లారని తెలిపారు. ఇదే కోవలో ఒరిస్సా ప్రభుత్వం నిర్మిస్తున్న నీటి ప్రాజెక్టులతో ఉత్తరాంధ్రకు తీరని నష్టం వాటిల్లితోందని, లక్షలాది ఎకరాలు, లక్షలాదిమందికి సాగునీరు, త్రాగునీరు కూడా కరవవుతుందని తెలిపారు. ఒరిస్సాలో కూడా కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య ప్రభుత్వం ఉండటంతో చర్చించి రాష్ట్రానికి నష్టం జరగకుండా ఆ దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధాని మోదీని పొగిడే కార్యక్రమం తప్పితే రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి వివాదాలపై మాట్లాడి పరిష్కరించలేని పరిస్థితిలో కూటమి నేతలు ఉండటం బాధకరమన్నారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ నిర్వహిస్తున్న వైద్య సీట్ల ప్రవేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో 102 అమలు చేయడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్ వర్గాల విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీజేసిన 102 జీవో ప్రకారం, జనరల్ కేటగిరీలో సీటు పొందగలిగిన రిజర్వేషన్ అభ్యర్థి, తాను అన్ని ఆప్షన్లు పెట్టినప్పుడు అతడ్ని జనరల్ కేటగిరీ కింద కేటాయించకుండా తీసుకెళ్లి రిజర్వేషన్ కేటగిరీలో కేటాయించేలా ఉంటుందన్నారు. అంటే ర్యాంక్ చూస్తే ఓపెన్ కేటగిరిలో ఉన్నప్పటికీ, సీట్ మాత్రం రిజర్వేషన్లో ఇస్తారని పేర్కొన్నారు. దీని ఆధారంగా రిజర్వేషన్లో రావాల్సిన ఒక సీటు పోతుందన్నారు. రాబోయే వైద్య సీట్ల ప్రవేశాల్లో జీవో 102 వల్ల తక్కువ ఆప్షన్లు పెట్టే రిజర్వేషన్ విద్యార్థులకు అనేక సమస్యలు తలెత్తే ప్రమాదముందని తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు న్యాయం జరగాలంటే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 102 జీవోను రద్దు చేసి, పాత జీవో 151ను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జీవో 102 పై విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వం జోక్యం చేసుకుని కమిటీని ఏర్పాటుచేసి, జీవోను తక్షణమే రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, లేదంటే విద్యార్థుల పక్షంగా సీపీఐ అండగా నిలబడి పోరాడుతుందని హెచ్చరించారు. పేదలకు ఆకలి తీర్చడానికి తీసుకువచ్చిన పీఎం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకం సజావుగా అమలు కావడంలేదని, భారీగా అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దాదాపుగా రూ. 20 వేల కోట్లు అక్రమాలు చోటుచేసుకున్నాయని, దీనిపై నిజనిజాలు బయటపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ బియ్యం పంపిణీలో కేంద్రం, రాష్ట్రం వాటా ఎంతెంత, సరఫరా చేస్తున్నారా లేదా అనేది ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యేల అండదండలతో రాష్ట్రంలో రేషన్ బియ్యం పెద్దఎత్తున అక్రమ రవాణా జరుగుతోందని సీజ్ ద షిప్ అన్న పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంలో విఫలం చెందారని అన్నారు. ఇటీవల భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోదీ భజనలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ లు మునిగితేలారేగాని, రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలపై స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. నీట్ అవకతవకలపై ఆందోళన చేసిన విద్యార్థులు న్యాయం కోసం పోరాడితే ఆ పోరాటాన్ని తప్పుదారి పట్టించే విధంగా మోదీని పొగడటం విడ్డురంగా ఉందన్నారు. నీట్ పేపర్ లీక్ కారణంగా 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, దేశంలో ఎన్నో అఘాయిత్యాలు చోటు చేసుకున్నాయని, వాటి పట్ల కనీస బాధ లేకుండా మోదీని ప్రపంచ మేధావి, విశ్వగురువు అంటూ పొగుడుతున్నారని, ఉసరవెల్లి నాటకాలను పక్కపెట్టి ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టాలని హితవు పలికారు. మోదీ పాలనలో అన్ని రంగాల్లో దేశం తిరోగమనం వైపు పయనిస్తోందని, తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టడం సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అన్యాయాలపై అందరిని కలుపుకొని సీపీఐ పోరాటం చేస్తుందని ప్రకటించారు. విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు రాజీనామా వెనుక పాల వ్యాపారానికి సంబంధించిన పెద్దల ఒత్తిడి ఉండిఉండవచ్చునని అభిప్రాయపడ్డారు. ఆయన రాజీనామా చేసిన వెనువెంటనే లీటరు పాల ధర రూ. 2 పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలపై అదనపు భారాలు మోపితే సీపీఐ సహించబోదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. దుర్గాభవాని, దోనేపూడి శంకర్ పాల్గొన్నారు.

## ఏఐసీటీఈ స్కాలర్‌షిప్‌కు ఆదిత్య విద్యార్థుల ఎంపిక




**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఏడుగురు విద్యార్థులు All India Council For Technical Education (AICTE ) స్కాలర్షిప్ కు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.వి. రవీంద్ర బాబు తెలియ చేసినారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ AICTE వారు ఎంపిక అయిన విద్యార్థులకు సంవత్సరానికి రూ 25,000 వేలు చొప్పున 3 సంవత్సరాలకు 75,000 విద్యార్థులకు అందిస్తారని తెలియ చేసినారు అంతే గాక ప్రతిభ అనేది కేవలం పుట్టుకతో వచ్చే గుణం మాత్రమే కాదు. దానిని గుర్తించి, కృషి, సాధన మరియు పట్టుదలతో మరింత అభివృద్ధి చేసుకోవచ్చు. నిరంతర ప్రయత్నం మరియు సాధన విజయానికి కీలకమైనవి అని పలికినాను. అనంతరం విద్యార్థులను అభినందించారు కళాశాల యాజమాన్యం మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలను తెలియ చేసినారు. విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపినారు.

## నడుపూరులో టీడిపి డోర్ టు డోర్



**పెడన,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** పెడన మండలం నడుపూరు గ్రామంలో టీడీపీ నాయకులు శనివారం నాడు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అర్జా నగేష్ సలపాటి ప్రసాద్ పరసా వెంకటేశ్వరరావు కన్నెపోటి సాయికిరణ్ చీర్ల కృష్ణ చీర్ల శివ కృష్ణ మోహనరావు తదితరులు పాల్గొన్నారు

## ఏపీపై ఎల్‌నినో పంజా.. కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్

**విజయవాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తాండవిస్తుంటే, ప్రభుత్వం రైతులను గాలికొదిలేసి రాజకీయాలు, పొగడ్త సభల్లో మునిగి తేలుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడితో పాటు ప్రధాని నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను షర్మిల గణాంకాలతో సహా వివరించారు. జూలై చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే 69 శాతం వర్షపాతం లోటు నమోదైందని తెలిపారు. జూన్ 1 నుంచి జూలై మధ్య వరకు 166.76 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా, కేవలం 86.51 మి.మీ. మాత్రమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చెయ్యాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్ళినా పండుగ వాతావరణంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పట్ల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి




**ఏలూరు/కలిదిండి,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కలిదిండి గ్రామంలో ఈ నెల 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందస్తు ఏర్పాట్లను శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి పార్థసారధి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండు హెలిప్యాడ్ , అగ్రికల్చర్ మార్కెటు కమిటీ కార్యాలయం ప్రక్కన ఖాళీస్థలంలో ప్రజావేదిక, అగ్రికల్చర్ మార్కెటు కమిటీ కార్యాలయం క్యాడరు మీటింగు సభాస్థలి, తదితర ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. రాష్ట్ర మంత్రితో పాటు ఏలూరు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ముఖ్యమంత్రి భద్రతా అధికారులు, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన కలిదిండి మండలంలో "మీ భూమి-మీహక్కు'రాజముద్రతో రూపొందించిన పట్టదారు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఏ గ్రామం పర్యటించినా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పట్ల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గత పాలకులు రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా విధ్వంసం సృష్టించారన్నారు. రాష్ట్రంలో అందరి సంక్షేమం, అన్ని ప్రాంతాలు అభివృద్ధి, సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చి ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రెవెన్యూ శాఖలో చేసిన విధ్వంసం కారణంగా దానిని పునరుద్ధరించడానికి ఇన్ని నెలలు పట్టిందని, ప్రజలు ఆస్తులకు భరోసా, ప్రజలు జీవితాలకు విశ్వాసం కల్పించాలన్న కారణంగా రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు మీఆస్తిపై వారి బొమ్మలు వేసుకున్నారని, ఆస్తిమీది, ఫోటో ఆయనది అన్నారు. సరిహద్దు రాళ్లపై కూడా ఆయన బొమ్మ చెక్కించుకున్నారని, 77 ఏళ్ల చరిత్రలో ఇలాంటి వ్యక్తిని ఎప్పుడూ చూడలేదని అన్నారు. 2019-24 మధ్య జరిగిన వ్యవహారాలు కారణంగా పెద్ద ఎత్తున భూవివాదాలు వచ్చాయని, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలు నుంచి వచ్చిన అర్జీల్లో ఎక్కువ శాతం భూ సమస్యలేనని అన్నారు. అందుకే శాశ్వతంగా భూసమస్యల్ని పరిష్కారం చేసి భూమిని హక్కుగా మీకు కల్పించాలనే ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. గతపాలకులు ల్యాండు టైటిలింగు యాక్టు ద్వారా బెదిరించి మీ ఆస్తుల్ని కాజేయాలని చూశారని, మేము అధికారంలోకి వస్తూనే ఆ చట్టాన్ని రద్దుచేసి మీకు న్యాయం చేశామని అన్నారు. సచివాలయం లోనే భూమి రికార్డులకు సంబంధించిన వివరాలను సరిచేసుకునే అవకాశాన్ని కూడా స్వర్ణవార్డు, స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో చేసుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ అధినేత జగన్మోహన్ రెడ్డి అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవంతో అతి తక్కువ సమయంలో గాడిలో పెడుతున్నారని అన్నారు. అమరావతి, పోలవరం, రాష్ట్రంలో వివిధ నీటి ప్రాజెక్టులు, పెట్టుబడులు, పరిశ్రమలు స్థాపనలు నిరంతరం ముఖ్యమంత్రి ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో పట్టాదారు పాసుపుస్తకాలు వారి బొమ్మలు వేసుకుని రూ 400 కోట్లు వృధా చేశారని తెలిపారు. కైకలూరు నియోజకవర్గంలో 22(ఏ) క్రింద 3,850 ఎకరాలకు మోక్షం కలిగిందని, ఎంతో మంది ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇందులో స్వాతంత్ర సమర యోధులు, ప్రజలు, రైతులు తమకు జరిగిన లబ్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియజెప్పడానికి, కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు.

# ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఆదేశాలతో... కాల్వ అభివృద్ధి పనులు ప్రారంభించిన బాలకృష్ణ

- శరవేగంగా జరుగుతున్న వెల్లటూరు పడమర చెరువు సప్లై ఛానల్ పూడికతీత పనులు
- పంట కాల్వ పూడికతీత పనులు పట్ల రైతులు, వ్యవసాయ కూలీలు హర్షం






**జి.కొండూరు (వెల్లటూరు),ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెల్లటూరు గ్రామ శివారు పడమర చెరువు నుంచి వ్యవసాయ రంగానికి సాగునీరు సజావుగా అందించేందుకు టీడీపీ యువ నాయకుడు, వెల్లటూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు పచ్చిగోళ్ళ బాలకృష్ణ ముందుకు వచ్చాడు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఆదేశాల మేరకు పచ్చిగోళ్ళ బాలకృష్ణ తన సొంత నిధులు సుమారు రూ. 4లక్షలు వెచ్చించి వెల్లటూరు బెడ్ డ్యామ్ నుంచి వెల్లటూరు పడమర చెరువు వరకు 3.300 కిలోమీటర్లు పొడవు కలిగిన పంట కాల్వ(సప్లై ఛానల్) పూడికతీత పనులు చేపట్టారు. 2024 ఆగస్టు, సెప్టెంబర్ లో సంభవించిన ఫ్లడ్ కారణంగా వెల్లటూరు పడమర చెరువు సప్లై ఛానల్ చాలావరకు పూడిపోయింది. దీంతో వెల్లటూరు బెడ్ డ్యామ్ నుంచి చెరువుకు సాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఎల్ నినో కారణంగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో పంటల సాగు విస్తీర్ణం తగ్గిపోవ డంతో చెరువు ఆయకట్టు రైతులు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు ను కలిసి వెల్లటూరు బెడ్ డ్యామ్ నుంచి వెల్లటూరు పడమర చెరువు వరకు ఉన్న పంట కాలువ (సప్లై ఛానల్) ను అభివృద్ధి చేయాల్సిందిగా కోరారు. ఫ్లడ్ కారణంగా పంట కాలువ పూడిపో యిందని, బుడమేరు వాగు నీటిని ఈ పంట కాలువ ద్వారా చెరువుకి మళ్లించడం జరుగు తుందని,అయితే కాలువ పూడిపోవడంతో సాగునీటి సరఫరా నిలిచిపోయిందని, ఈ పంట కాల్వ పూడికతీత పనులు చేపడితే చెరువు కింద వందల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందే అవకాశం ఉందని రైతులు ఎమ్మెల్యే వసంత దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పచ్చిగోళ్ళ బాలకృష్ణ పంట కాల్వ పూడిక తీత పనులు ప్రారంభించారు.

**శరవేగంగా జరుగుతున్న వెల్లటూరు పడమర చెరువు సప్లై ఛానల్ పూడికతీత పనులు:** గత రెండు రోజులుగా వెల్లటూరు పడమర చెరువు సప్లై ఛానల్ పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇరిగేషన్ ఏఈ టి.రాజేష్, సిబ్బంది పర్యవేక్షణలో పంట కాల్వ పూడికతీత పనులు జరుగుతున్నాయి. 2024లో బుడమేరు వాగుకు వచ్చిన వరద కారణంగా సప్లై ఛానల్ లో ఇసుక మేటలు ఏర్పడ్డాయని ఏఈ తెలిపారు. కాల్వలో పూడికను తొలగించడంతోపాటు దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలు,ఇతర వ్యర్థాలు తొలగిస్తున్నట్లు వెల్లడించారు. చెరువు విస్తీర్ణం 268.78 ఎకరాలు కాగా,ఈ చెరువు కింద వెల్లటూరు,కందులపాడు, హెచ్.ముత్యాలంపాడు, చెవుటూరు, ఆత్కూరు గ్రామాలకు సంబంధించి మొత్తం 906 ఎకరాల ఆయకట్టు సాగవుతుందని ఏఈ రాజేష్ తెలియ జేశారు.

**కాల్వ పూడికతీత పనులు పట్ల రైతులు, వ్యవసాయ కూలీలు హర్షం:** వెల్లటూరు పడమర చెరువు సప్లై ఛానల్ పూడికతీత పనులు చేపట్టడంతో రైతులు వ్యవసాయ కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలువ పూడిపోవడంతో వెల్లటూరు బెడ్ డ్యామ్ నుంచి సాగునీటి సరఫరా నిలిచిపోయిందని, పంట కాలవ అభివృద్ధి పనులతో కొంతమేర సాగునీటి ఇబ్బందులు తొలగిపోతాయని రైతులు తమ ఆశాభావం వ్యక్తం చేశారు. పంట కాల్వ పూడికతీత పనులు చేపట్టడంపై ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కి పచ్చిగోళ్ళ బాలకృష్ణ, ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల సేవాభావం అభినందనీయం

- సిద్ధార్థ మెడికల్ కాలేజీకి రూ.75 లక్షల విలువైన 15 అత్యాధునిక వైద్య పరికరాల విరాళం
- విద్యార్థులు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్వ విద్యార్థుల సహకారం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ




**విజయవాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు తమ మాతృసంస్థపై ఉన్న మమకారంతో విద్యార్థులు, రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రూ.75 లక్షల విలువైన 15 అత్యాధునిక వైద్య పరికరాలను విరాళంగా అందించిన కార్యక్రమానికి శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ, తాము విద్యనభ్యసించిన మాతృసంస్థకు పూర్వ విద్యార్థులు తిరిగి సేవలందించడం అభినందనీయమని అన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా వైద్య పరికరాలను విరాళంగా అందించడం ద్వారా పూర్వ విద్యార్థులు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారని కొనియాడారు. అత్యాధునిక పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులోకి రావడం వల్ల వైద్య సేవలను మరింత ఆధునీకీకరించడంతో పాటు, రోగులకు వేగవంతమైన, సురక్షితమైన వైద్య సేవలు అందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యంగా రక్త మార్పిడి సేవల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వల్ల రోగులకు సురక్షితమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు మొత్తం రూ.75 లక్షల విలువైన 15 అత్యాధునిక వైద్య పరికరాలను ఆసుపత్రికి అందజేశారు. వీటి ద్వారా ఆసుపత్రిలో వైద్య సేవల సామర్థ్యం మరింత పెరగడంతో పాటు, రోగులకు అవసరమైన సమయంలో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘునందన్, సిద్ధార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.వై. రావులు మాట్లాడుతూ విరాళంగా అందించిన పరికరాల్లో 'స్టెరైల్ కనెక్టింగ్ డివైజ్' అత్యంత ప్రాధాన్యత కలిగినదని వైద్యులు తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు అవసరమయ్యే కొద్దిపాటి రక్తాన్ని కూడా తక్కువ మోతాదులో, అత్యంత సురక్షితమైన పద్ధతిలో సరఫరా చేసేందుకు ఈ పరికరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి పరికరాలు చాలా తక్కువ ప్రాంతాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సిద్ధార్థ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ఈ పరికరం అందుబాటులోకి రావడం వల్ల చిన్నారులతో పాటు అవసరమైన ఇతర రోగులకు కూడా రక్త మార్పిడి సేవలను మరింత సురక్షితంగా అందించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఆధునిక జెల్ టెక్నాలజీ ఆధారిత పరికరాల వినియోగం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ మంది రోగులకు రక్త సంబంధిత సేవలు అందించేందుకు వీలవుతుందని అధికారులు తెలిపారు. రక్త అనుకూలత పరీక్షలు, రక్త మార్పిడి ప్రక్రియలో ఈ సాంకేతికత కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గత ఆరు నెలల కాలంలో సుమారు 6 వేల మంది రోగులకు రక్తం సరఫరా చేసినట్లు తెలిపారు. ఆధునిక పరికరాలు అందుబాటులోకి రావడంతో భవిష్యత్తులో మరింత వేగంగా, సురక్షితంగా రక్త మార్పిడి సేవలను అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని వివరించారు. పూర్వ విద్యార్థుల సహకారంతో అందుబాటులోకి వచ్చిన ఆధునిక వైద్య పరికరాలు ఆసుపత్రిలోని వైద్య సేవల నాణ్యతను మరింత పెంచేందుకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులకు ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘునందన్, సిద్ధార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.వై.రావు, పూర్వ విద్యార్థుల సంఘం సెక్రటరీ డాక్టర్ అమన్న, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రంజిత తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యవిమర్శ కూడా విమర్శకు గురికావాలి : ఆచార్య రాచపాలెం


## ఘనంగా అరసం "విమర్శ – పాఠశాల" ప్రారంభం



**అనంతపురము, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఆధునిక కాలంలో శాస్త్రస్థాయికి ఎదుగుతున్న సాహిత్య విమర్శ కూడా విమర్శకు గురికావాలని కేంద్ర సాహిత్యఅకాడమీ అవార్డుగ్రహీత, ఏపీ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు, సుప్రసిద్ధ సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో "సాహిత్య విమర్శ: పాఠశాల" శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఆర్డీటి ఎకాలజీ సెంటర్లో రెండురోజుల పాటు జరగనున్న తరగతుల ప్రారంభ సభకు, అరసం జిల్లా అధ్యక్షులు భీమిరెడ్డి ఈశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. తొలుత విద్యార్థులు పేర్ల నమోదు చేసుకుని, తర్వాత పరస్పర పరిచయం చేసుకున్నారు. ముఖ్య అతిధిగా అరసం రాష్ట్ర కార్యదర్శి శరత్ చంద్ర జ్యోతిశ్రీ, ఆత్మీయ అతిథిగా అరసం సామాజిక మాధ్యమాల నిర్వహణ కార్యదర్శి ఏఎంఆర్ ఆనంద్ హాజరయ్యారు. ప్రముఖ సాహితీ విమర్శకులు, అరసం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి అవగాహనా ప్రసంగం చేశారు. గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డా. వికె పద్మావతి, మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రమాకాంత్ రమణ సభలో తమ సందేశమిచ్చారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి డా. తన్నీరు నాగేంద్ర సభకు ఆహ్వానం పలికి, చక్కగా నిర్వహించారు. మొదటి తరగతిలో విశ్రాంత అధ్యాపకులు, సాహితీ విమర్శకులు డా. కె నాగేశ్వరాచారి సాహిత్య విమర్శ, నిర్వచనం, ప్రయోజనం అనే అంశంపై మాట్లాడారు. రెండవ తరగతిలో ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి "తెలుగు సాహిత్య విమర్శ పుట్టుక-వికాసం" గురించి వివరించారు. మూడవ తరగతిలో డా. కె నాగేశ్వరాచారి "సాహిత్య విమర్శకులు- అర్హతలు, బాధ్యతలు" గురించి విపులంగా ప్రసంగించారు. చివరిగా విద్యార్థులు - ఉపాధ్యాయులు సంభాషణ అర్థవంతంగా సాగింది. ఈ సందర్భంగా ఆచార్య రాచపాలెం మాట్లాడుతూ, సమాజం - సాహిత్యం - సాహిత్య విమర్శ మధ్య విడదీయరాని సంబంధం ఉంద న్నారు. సాహిత్యానికి జన్మస్థానం గమ్యస్థానం సమాజమే అని రారా అన్నారని, సాహిత్య విమర్శకు కూడా జన్మస్థానం గమ్యస్థానం సమాజమే అని రాచపాళెం అన్నారు. సాహిత్యంలోనూ, సమాజంలోనూ విమర్శ అనేది ఒక ప్రజాస్వామిక ప్రక్రియ అన్నారు. సాహిత్య విమర్శ ఎంతో గొప్పదని ఆచార్య రాచపాలెం అభిప్రాయపడ్డారు. తెలుగులో సాహిత్య విమర్శ నిరంతరం ఎదుగుతూ, జాగరూకతతో ఉందన్నారు. పరిణామక్రమంలో విమర్శ కూడా శాస్త్ర స్థాయికి చేరుకుంటూ ఉందన్నారు. సాహిత్య విమర్శ భారతీయ భాషల్లో ఆధునిక ప్రక్రియ అన్నారు. ప్రాచీన కాలంలో ప్రత్యేక ప్రక్రియగా లేకపోయినా, విమర్శ అవసరాన్ని తిక్కన గుర్తించారని తెలిపారు. సాహిత్య విమర్శను సంప్రదాయ, ఆధునిక విమర్శగా రెండురకాలుగా విభజించుకోవచ్చన్నారు. అనేక పత్రికలు సాహిత్య విమర్శను ఎంతగానో ప్రోత్సహించాయన్నారు. కట్టమంచి రామలింగారెడ్డి రాసిన "కవిత్వతత్వ విచారం" గ్రంథం ఆధునిక తెలుగు సాహిత్య విమర్శకు పరిణతరూపమన్నారు. సామాజిక, సాహిత్య చరిత్రలు కలిసి పయనిస్తాయని కట్టమంచి రాశాడన్నారు. కవిత్వంలో వస్తువు, శిల్పం రెండూ ముఖ్యమని, పాత్రలు సహజంగా ఉండాలని చెప్పారు. పింగళి సూరన తర్వాత, ఆధునిక సాహిత్య విమర్శకు గొప్ప ప్రేరణ వేమన అని రాచపాలెం అన్నారు. ప్రాచీన తెలుగు కవిత్వంలో శిల్పరహస్యాలను విశ్వనాథ సత్యనారాయణ విశ్లేషించారన్నారు. అభ్యుదయ కవిత్వం మొదలైనప్పుడే, అభ్యుదయ సాహిత్య విమర్శ మొదలైందన్నారు. తెలుగు సాహిత్య విమర్శ సంఘర్షిస్తూ ముందుకు సాగిందన్నారు. విమర్శ ప్రగతి సోపానమని, 1950 తర్వాత గొప్ప సాహిత్య విమర్శ వచ్చిందని, అనేక సిద్ధాంత గ్రంథాలు వచ్చాయని వివరించారు. తెలుగు సాహిత్య విమర్శ ఎదగడానికి, అభివృద్ధి చెందడానికి దోహదం చేసిన సంఘటనలు కొన్ని ఉన్నాయన్నారు. గురజాడ, చలం, జాషువా శతజయంతుల సందర్భంగా చర్చలు, సదస్సులతో విమర్శ మరింత మెరుగుపడిందన్నారు. 1990 తర్వాత సాహిత్య విమర్శలో మూల్యాంకనం, పునర్మూల్యాంకనం ప్రస్తావనకు వచ్చాయన్నారు. సామాజిక సందర్భం మారినప్పుడు సాహిత్య సూత్రాలు కూడా మారతాయన్నారు. సాహిత్య విమర్శకు గొప్ప సూత్రాలనందించిన రాచమల్లు రామచంద్రారెడ్డి, త్రిపురనేని మధుసూదనరావు ఈ ప్రక్రియకు రెండు స్తంభాల్లాంటి వారన్నారు. మార్క్సిస్టులు భౌతిక వాదులని, కుల వ్యతిరేకులని రాచపాలెం చెప్పారు. స్త్రీవాదం వచ్చాక పాత సాహిత్యాన్ని మూల్యాంకనంతో పాటు, పునర్మూల్యాంకనం చేసిందన్నారు. కారంచేడు, చుండూరు ఘటనల నేపథ్యంలో దళితవాదం మొదలై, అంబేద్కర్, జాషువా శతజయంతుల సందర్భంలో మరింత విస్తృతమైందన్నారు. బాబ్రీ మసీదు విధ్వంసం నేపథ్యంలో అభద్రతాభావంతో ముస్లింవాదం మొదలైందన్నారు. గిరిజన సాహిత్య విమర్శ కూడా గొప్పగా వస్తున్నదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సందర్భంగా, ప్రాంతీయ అస్తిత్వవాద సాహిత్యం, విమర్శ బలం పుంజుకున్నా యన్నారు. కొడవటిగంటి కుటుంబరావు చెప్పినట్లు విమర్శ మీద కూడా విమర్శ ఎక్కువగా రావాలన్నారు. సాహిత్యం సమాజ జీవితాన్ని వ్యాఖ్యానిస్తే, విమర్శ సాహిత్య జీవితాన్ని విశ్లేషిస్తుందన్నారు. కారా మాస్టారి "యజ్ఞం" 35 పేజీల కథమీద 500 పేజీల విమర్శ రావడం, తుమ్మేటి "పనిపిల్ల" కథలమీద 100 మంది విమర్శకులు మాట్లాడడం, గురజాడ "దేశభక్తి" కవిత మీద 30 కి పైగా వ్యాసాలు రావడం, ఇనాక్ "ఊరబావి" కథమీదనే 30 వ్యాసాలు రావడం వంటివి తెలుగు సాహిత్య విమర్శలో అద్భుతాలన్నారు. అల్లసాని పెద్దన వాడిన "ఇనుపకచ్చడాల్" అనే ఒక్కమాట మీద తాపీ ధర్మారావు, "కపిత్థాకార భూగోళ" అనే గురజాడ వాడిన ఒక మాట మీద శిష్ట్లా, శ్రీనివాస్ చెరో పుస్తకం రాశారన్నారు. కన్యాశుల్కం నాటకంలో గిరీశం "భారతదేశం పతనానికి పదకొండు కారణాల" మీద బళ్ళారి రాఘవ 1935 లో ఒక ప్రసంగమే చేశారన్నారు. తెలుగు సాహిత్య విమర్శ ఎదుగుదల మీద రచయితల అసంతృప్తులు పూర్తిగా ఆమోదనీయాలు కాదన్నారు. అయినా ఆ అసంతృప్తులు నిరాధారాలు కాదని అభిప్రా యపడ్డారు. చేరా, త్రిపురనేని వంటివారు ఆ అసంతృప్తులకు సమాధా నం చెప్పారని గుర్తుచేశారు. 1829లో సిపి బ్రౌన్, కావాలి రామ స్వామి ఆధునిక తెలుగు సాహిత్య విమర్శకు పునాది వేశారన్నారు. 1914 నాటి "కవిత్వతత్వ విచారం"తో తెలుగు సాహిత్య విమర్శ సంపూర్ణ ఆధునిక ప్రక్రియగా రూపుదిద్దుకుందన్నారు. "కవిత్వతత్వవిచారం" రాకతో ఆధునిక తెలుగు సాహిత్య విమర్శ సంప్రదాయ, ఆధునికతగా రెండు పాయలుగా చీలిందన్నారు. ఆధునిక విమర్శలో అనేక విభాగాలేర్పడ్డాయన్నారు. ఆధునిక తెలుగు సాహిత్య విమర్శకు ఇద్దరు ప్రాచీన తెలుగు కవులు ఆధారం కావడం విశేషమన్నారు. పింగళి సూరన, వేమన, వాళ్ల తర్వాత గురజాడ కారణంగా ఆధునిక తెలుగు సాహిత్య విమర్శ అభివృద్ధి చెందిందన్నారు. ఆధునిక తెలుగు సాహిత్య విమర్శ మూల్యాంకనం , పునర్ మూల్యాంకనం అనే రెండు కర్తవ్యాలు నిర్వహిస్తున్నదన్నారు. 1950 దాకా తెలుగు సాహిత్య విమర్శ మీద ప్రధానంగా అలంకారశాస్త్ర ప్రభావం ఎక్కువగా వుండేదని, ఆ తర్వాత మార్క్సిజం ప్రభావం ఎక్కువయిందన్నారు. 1899 ప్రాంతంలోనే వెళ్ళేది రామచంద్ర రావు లోకములో కావ్యం విమర్శను కడు నిష్ఠురపు పని అన్నారని గుర్తుచేశారు. అప్పటికే సాహిత్య లోకంలో విమర్శను సహించలేనితనం మొదలైందన్నారు. తెలుగులో సాహిత్యం మీద విమర్శ వచ్చినట్లుగా, విమర్శ మీద విమర్శ అంతగా రావడం లేదన్నారు. ఎస్వీ రామారావు, సంపత్కుమారాచార్య, యాకుబ్ వంటి కొందరే దాని జోలికి వెళ్లారని రాచపాలెం వివరించారు.

# 23న విజయవాడలో 'సృజనోత్సవం' సాహిత్య సాంస్కృతిక సందడి

- గుంటూరు - చిత్రకళా వీధిలో కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించిన మంత్రి కందుల దుర్గేష్



**గుంటూరు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** కవులు, రచయితలు, కళాకారుల్ని ప్రోత్సహించేందుకు మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఆగష్టు 23న ఆదివారం విజయవాడలో జరపబోతున్న 'సృజనోత్సవం' సాహిత్య సాంస్కృతిక సందడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ కరపత్రాన్ని శనివారం గుంటూరులో జరుగుతున్న చిత్రకళావీధిలో నిర్వాహకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ- వాడుక భాష పితామహుడు గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా సాహిత్య సాంస్కృతిక వికాసం కోసం, భాషాభివృద్ధి కోసం చేసే ఇలాంటి కార్యక్రమాలు రాష్ట్రమంతా జరగాల్సి వుందన్నారు. మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ మాట్లాడుతూ భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకోసం జరపబోతున్న ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు, మినీ స్కిట్స్, కవి సమ్మేళనాలు, పుస్తకావిష్కరణలు, గజల్ గానం, గిడుగు సేవా పురస్కారాలు వుంటాయన్నారు. ఈ కార్యక్రమానికి తప్పకుండా రావాలని మంత్రి కందుల దుర్గేష్ని కోరారు. ఉదయం 10 గంటలకు 'కళాక్షేత్ర ది డాన్స్ అకాడమీ' నిర్వాహకులు ఎ. గీత, పి. మౌనిక శిష్యబృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. హాజరైన కవులు, కళాకారులందరికీ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశామన్నారు. శాలువా, జ్ఞాపికతో సత్కారం వుంటుందన్నారు. కవి సమ్మేళనం కోసం 83329 03156 నెంబరులో సంప్రదించవచ్చు న్నారు. కార్యక్రమంలో సృజనోత్సవం పర్యవేక్షకుడు చొప్పా రాఘవేంద్రశేఖర్, డా. కత్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188